



## మొబైల్ హాస్పిటల్ వైద్య పరికరాలు సరఫరా చేసేందుకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 15, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు





2 లో..

## ఫైర్ బ్రాండ్‌కు.. రాజ్యసభ సీటు

ఖమ్మం ఎంపీగా రెండుసార్లు ప్రాతినిధ్యం

కేంద్ర మంత్రిగా రెండు పర్యాయాలు పనిచేసిన రేణుక

నాలుగోసారి మళ్లీ రాజ్యసభకు

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

మాజీ కేంద్రమంత్రి, జిల్లా ఆడబిడ్డగా చెప్పుకునే ఫైర్ బ్రాండ్ గారపాటి రేణుకా చౌదరి తెలంగాణ నుంచి రాజ్యసభకు వెళ్లనున్నారు. ఆమె పేరును ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ బుధవారం ప్రకటించారు. ఆమెతో పాటుగా మరో సీటుకు అనిల్ కుమార్ యాదవ్ పేరును ప్రకటించారు. రాజ్యసభకు ఈ నెల 15న నామినేషన్లు వేసేందుకు చివరి తేదీ కావడంతో బుధవారం కాంగ్రెస్ అధిష్టానం తమ అభ్యర్థుల జాబితాను ప్రకటించింది.



# భరోసా లేని.. భద్రాద్రి కొత్తగూడెం

## అక్రమాలకు కేరాఫ్‌గా మారిన వైనం

**నిజాయితీ పరులైన అధికారులు జిల్లాలో లేకపోవడంతో అడ్డదారి వ్యవహారాలకు రెక్కలొచ్చేస్తున్నాయి. పాలనా వైఫల్యమో, అవినీతి పాపమో తెలియదుగానీ ఇక్కడ జరుగుతున్న అవినీతి తంతు చూస్తుంటే ప్రజలకు భరోసాలేదనేది మాత్రం ప్రస్పుటమౌతోంది. కేవలం పాపపు కూడును తినడానికి మాత్రమే అలవాటు పడ్డ కొందరు అవినీతి పరులైన అధికారుల కారణంగా అక్రమాలు రాజ్యమేలుతున్నాయనే చెప్పాలి. భరోసా ఇవ్వాల్సిన అధికారులే బరితెగింపు చర్యలకు బానిసలు కావడంతో జిల్లా వ్యాప్తంగా పలుప్రాంతాలు పాపపు పనులతో నిండిపోతున్నాయి.**

భద్రాద్రికొత్తగూడెం క్రైంబ్యూరో, ప్రభాతవార్త

దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాద్రి నామకరణంతో మొదలైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజల్లో అభద్రతాభావం నెలకొంది. అడ్డదారి వ్యవహారాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన ఈజిల్లాలో నైతిక విలువలు దిగజార్చుకొని పనిచేసే అధికారుల సంఖ్యే ఎక్కువగా ఉండటంతో ఇక్కడ మాఫియా పోకడలకు అడ్డూఅదుపులేకుండా పోతోంది. దొంగతనాలు... దొడ్డిదారి వ్యవహారాలు...మాఫియా పోకడలు....మద్యం దందాలు....వైద్యుల వికృతమైన చేష్టలు...అమానవీయమైన ఘటనలు...ప్రస్తుతం జిల్లాకు ఆభరణాలు మారాయి.ఏ అంశాన్ని పరిశీలించినా అవినీతి అధికారుల పాపాల నైజం ప్రస్పుటమౌతూ వస్తోంది.

జిల్లాలో పట్టపగలే దొంగతనాలు జరుగుతున్న పరిస్దితి నెలకొంది. భద్రాచలంలాంటి పట్టణాల్లోనే పగటిపూట ఇంటితాళాల పగలగొట్టి దొంగతనానికి పాల్పడే సాహసాలు చేస్తున్న దుస్దితి. దొంగల భయం ప్రజలను అభద్రతా భావంలోకి నెట్టేస్తోంది.

- ఎక్కడ చూసినా అభద్రతాభావం
- సరదాగా చేసేస్తున్నారు దొంగతనం
- రామయ్యసన్నిది నుండే గంజాయి ప్రయాణం
- సింగరేణి అడ్డాగా దొంగలరాజ్యం
- అంతరిస్తున్న మానవీయ కోణం
- పశువిక్రయాల్లో ప్రధమస్ధానం
- ఇక్కడ మద్యం మాఫియాదే శాసనం
- పెట్రేగుతున్న ఇసుక అక్రమం
- ‘జుగుప్సా’కరంగా వైద్యుల పయనం
- నిజాయితీ అధికారులు లేకనే ఈశాపం



2 లో..

## కాంగ్రెస్‌లో చేరిన 20 మంది వార్డు కౌన్సిలర్లు

కొత్తగూడెం, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన 20 మంది బీఆర్ఎస్ వార్డు కౌన్సిలర్లు కారు పార్టీకి గుడ్‌బై చెప్పి హస్తం గూటికి చేరారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఏఐసీసీ సెక్రటరీ రోహిత్‌చౌదరి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌ల సమక్షంలో చేరికలు జరిగాయి.



## రాజ్యసభ అభ్యర్థిగా వద్దిరాజు ఖరారు


- రెండవసారి విధేయతకు పట్టం
- నేడు నామినేషన్ దాఖలు



9వ పేజీలో...

## జిమ్ చేస్తూ గుండెపోటుకు గురై వ్యక్తి మృతి

ఖమ్మంలో తీవ్ర విషాదం



2వ పేజీలో...

# భరోసాలేని 'భద్రాద్రి కొత్తగూడెం'

(మొదటి పేజీ తరువాయి..)

అసాంఘిక శక్తుల విచ్చలవిడితనంపై సరైన రివ్యూలు జరగడంలేదనే వాదనలు వినిపి స్తున్నాయి. దొంగలకు ధైర్యాన్ని ఇచ్చేపాలన జిల్లాలో ఉండటం దురదృష్టకరం.ఈ వ్యవహారంపై తప్పించుకునే దోరణితో కాకుండా ఓ సీరియస్ రివ్యూచేసి ప్రజలకు ముందుగా బరోసాఇవ్వాల్సి న భాద్యత అధికారులకు ఉంది.సింగరేణి లాంటి అత్యంత పెద్దసంస్థలోనే బొగ్గు దొంగతనాలు యధేచ్ఛగా చేస్తున్న పరిస్థితి చూస్తుంటూ జిల్లాకు సమర్ధులైన అధికారులు అవసరం అనే విషయం మాత్రం అర్దంఅవుతోంది.

పవిత్రమైన పుణ్యక్షేత్రాన్నే అడ్డాగా చేసుకొని భావిభారత పౌరుల జీవితాలను నాశనం చేసే గంజాయి వివిద ప్రాంతాలకు తరలి వెలుతుంటే మాలాలను అన్వేషణ చేయాల్సి న గురుతర భాధ్యతలను విస్మరిస్తున్న అధికారయంత్రాంగం చేతులుదులుపుకునే పరిస్థితివైపే మొగ్గు చూపడం భాదాకరం.గంజాయి అక్రమరవాణా విషయంలో పట్టుబడేది గోరంత..పయనించేంది కొండంత అనే విమర్శల నేపధ్యంలో అధికారులు మూలాలపై దృష్టి పెట్టాల్సి న అవసరం ఉంది.ఇటీవలె గంజాయి తరలింపు వ్యవహారంలో పోలీస్‌శాఖకు చెందిన ఓ ఉద్యోగి పాత్రుందనే ఆరోపణల నేపధ్యంలో ప్రజల్లో మరింత భయానక పరిస్థతి నెలకొంది. కాపాడాల్సి న వాడే కాటేసే చర్యలకు పాల్పడితే తమకు దిక్కెవరు అనే భావన ప్రజల్లో వచ్చేసింది.ఒక క్రిందిస్థాయి ఉద్యోగికి గంజాయి తరలింపుకు సంబందం ఉందంటే కొందరు పెద్దస్థాయి అధికారులు కూడా ఆ భాగోతం వెనక ఉంటారనే ఆరోపణలపై ఉన్నతస్థాయి అధికారులు ఎందుకు ఆలోచన చేయలేదనే ప్రశ్న ఇక్కడ వ్యక్తమౌతోంది. ఇలాంటి మూలాలు వెలుగులోకి వస్తేనే అవినీతికి పాల్పడాలంటే మిగతావాళ్ళు వెనకడుగు వేసే పరిస్థితి ఉంటోంది అలా కాకుండా ఇలా పెద్ద అధికారులను కాపాడే ప్రయత్నాలు జరిగితే గంజాయి కాటుకు యువత బలికాక తప్పదు. ఆకాటుకు అధికారుల పిల్లలు కూడా బలిఅయ్యే అవకాశాలు లేకపోలేదు.ఈ నేపధ్యంలో అవినీతి అధికారులు తమ కక్కుర్తి వ్యవహారాలు పక్కనబెట్టి గంజాయిని పూర్తిస్థాయిలో నియంత్రించేలా చర్యలు చేపట్టాలి.

జిల్లాలో అత్యంత అమానవీయమై ఘటనలు నిత్యం చోటుచేసుకుంటున్నా అధికార యంత్రాంగం మాత్రం అత్యంత కర్కశంగానే వ్యవహరిస్తోంది.జిల్లాలో చర్ల మండలాని కేంద్రంగా చేసుకొని పెద్దఎత్తున గోవుల అక్రమ రవాణా సాగుతుంటే ఆ వ్యవహారంలోనూ మామూళ్ళ మూటలకోసం చేతులు చాచే అధికారుల ఉండటం నిజంగా దుర్మార్గమే.గోవుల అక్రమరవాణాకు సంబందించి షోషల్ మీడియాలో నిత్యం అప్‌డేట్స్ వస్తున్నా పత్రికల్లో కధనాలు వస్తున్నా చర్యలు తీసుకోవాల్సి న అధికారులు వాటిని చూపించి మరీ ఎక్కువగా మామూళ్ళు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వస్తున్నాయి.భగవత్‌స్వరూపంగా భావించి గోవులను అత్యంత ఘోరంగా హీనంగా వాహనాల్లో తొక్కించి మరీ తీసుకెలుతున్న దృశ్యాలు హృదయవిధారకంగా కనిపిస్తున్నా పట్టింపేలేని ఘోరమైన పరిస్థితి ఇక్కడ నెలకొంది.జిల్లాలో పెద్దపెద్ద సంతలు జరిగే ప్రాంతాలనుండి గోవులను కర్కశంగా తరలించుకు పోవడం పరిపాటిగా మారిందనే చెప్పాలి.మరి ఇలాంటి ఘటనల విషయంలోనూ మౌనంగానే ఉంటున్న అధికారులు పాపాలకు ప్రతీకగా నిలుస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా సాగతున్న ఇసుకదందా, మద్యం అక్రమాలకు అడ్డూఅదుపే లేదు.మద్యం అక్రమాలపై సంబందింత అధికారులు మౌనంగా ఉండటంతో దోపిడీ యధేచ్ఛగా సాగుతోంది. మద్యం సిండికేట్ ఇష్టారాజ్యంగా మద్యంధరలు నిర్ణయంచబడ్డాయి.దోపిడీ దరలతో మద్యం ప్రియులను దోచుకుంటున్న వ్యాపారుల ఆగడాలను అరికట్టేదిశగా ఎలాంటి చర్యలు ఇక్కడ ఉండవు.విచ్చలవిడిగా నిబందనలకు విరుద్దంగా జిల్లాలో సాగుతున్న దొడ్డిదారి విక్రయాలు ఒక్కోచోట శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉంటున్నాయనే విమర్శలు ఉన్నాయి. మద్యం ప్రియుల వీరంగాలు ఎక్కువౌతున్నాయనే ఆరోపణలు వస్తున్నప్పటికీ పట్టించుకునేదెవరనే ప్రశ్న ఇక్కడ ప్రశ్నార్ధకంగానే మిగిలింది.మరోవైపు జిల్లాలో భద్రాచలం బూర్గంపాడు సారపాకలాటి ప్రాంతాల్లో ఇసుక అక్రమాలకు అడ్డుకట్టవేసే పరిస్థితే లేదు.ఇక్కడ ఇసుక మాఫియా శాసనం నడుస్తోంది.మాఫియా బరితెగింపు వ్యవహారాలకు అవినీతి యంత్రాంగం తోడవడంతో ఇసుక అక్రమాలకు అడ్డుచెప్పేవారే లేరు.అటు మద్యం సిండికేట్,ఇటు ఇసుక మాఫియా ఆడించినట్లుగా ఆడే యంత్రాంగం జిల్లాలో ఉన్న నేపధ్యంలో అక్రమాలను ఎవరు నిరోధించగలరు.మద్యం ఇసుక మాఫియా ఆగడాలపై సోషల్ మీడియాలో నిత్యం పోస్టులు పెడుతున్నా ఆయా గ్రూపుల్లో అధికారులు ఉన్నా కళ్ళుండీ చూడలేని గుడ్డివాళ్ళ మాదిరిగానే వ్యవహరిస్తూ పోతుంటారు.

ప్రాణాలను పోసే వృత్తిలోఉన్న వైద్యులు సైతం జుగుప్సా కరంగా వ్యవహరిస్తూ పోతున్నారు.డబ్బే ప్రధానంగా వైద్యశాలలు నిర్వహిస్తున్న కొందరు వైద్యులు శవాలపై పేలాలు ఏరుకునే పాత్రను పోషిస్తున్నారు. ఇక్కడకూడా పవితమైన పుణ్యక్షేత్రం భద్రాద్రిలో ఉన్న కొందరు వైద్యుల వ్యవహారం మానవతా విలువలకు తిలోదకాలు ఇచ్చేలా ఉన్నాయన్నది ఇటీవలె చోటుచేసుకున్న అనేక పరిణామాలు చూస్తే అర్దంఅవుతోంది. ఇక్కడ శివుల విక్రయాలు,నిర్లక్ష్యం కారణంగా చిన్నారుల మరణాలకు కారణంఅవుతున్న పరిస్థితులు వైద్యుల అనైతిక చర్యలకు అద్దంపడుతున్నాయి. భద్రాద్రిలో కొందరు వైద్యులు (అందరూకాకాపోవచ్చు) కేవలం రాబడే లక్ష్యంగా పనిచేస్తూ అత్యంత కర్కశంగా వ్యవహరిస్తున్న పరిస్థితులు నిత్యం కనిపిస్తుంటాయి.అయితే ఇలాంటి వైద్యులు ఎన్ని తప్పులు చేసినా పాపాలు మూటగట్టుకుంటున్నా వారికి తోడుగా వైద్యుల యూనియన్ బరోసాగా ఉండటంతో వైద్యవృతిపరంగా సాగుతున్న అన్యాయాలకు ముగింపు ఉండటంలేదు.తాగాగా వివాదాస్పద వ్యవహారాల్లో భాగస్వామ్యులుగా ఉన్న కొందరి వైద్యులపై కేసులు సైతం నమోదు అయ్యాయి.అయితే గతంలో కూడా ఇలా వైద్యులపై కేసులు పెట్టినా సస్పెండ్ చేసినా వారితీరేమీ మారడంలేదు.పవిత్రమైన వైద్యవృత్తిని పెట్టుకొని కొందరు వైద్యులు తమ పాపాల చిట్టాను పెంచుకుంటూ పోతునేఉన్నారు. ఇలాంటి వారి వల్ల వస్తున్న కధనాలవల్ల నిజాయితీగా పనిచేసే వైద్యులు ఆవేదన వ్యక్తంచేసే పరిస్థితి నెలకొంది.

### నిజాయితీలేని అధికారులవల్లే

జిల్లాలో ఇలాంటి అడ్డగోలు పరిస్థితి నెలకొనడానికి కారణం ముఖ్యమైన శాఖల్లో నిజాయితీ పరులైన అధికారులు లేకపోవడమే. ప్రజలకు బరోసానిచ్చే పవిత్రమైన వృత్తిలో ఉండికూడా మాఫియా,మద్య దళారుల ఆడించినట్లుగా ఆడేవారివల్లే జిల్లాలో పాలనావైఫల్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. కేవలం అవినీతి సొమ్ముతో అందలాలు ఎక్కేప్రయత్నంలో భాగంగా ఆయా సొమ్ములతో తమ కుటుంబాలకు విలాసవంతమైన జీవితాలను అందిస్తున్నామనుకునే అవినీతి అధికారులు అక్రమార్కులు ఆయా సొమ్ములను ఎందరి ఉసురు పోసుకొని సంపాదిస్తున్నారు అన్న విషయాన్ని మాత్రం విస్మరిస్తుంటారు. ఈ క్రమంలో గంజాయి అక్రమాలకు సహకరించడం,మద్యం,ఇసుక మాఫియా ఆడించినట్లుగా ఆడటం,అడ్డగోలుగా సాగుతున్న అడ్డదారి వ్యవహారాలను చూసీచూడనట్లుగా వదిలేయడంవంటివి చేస్తున్నారు.దీంతో జిల్లాలో నిజాయితీలేమి అధికారులు కారణంగా ప్రజలకు బరోసాలేకుండా పోతోందనే చెప్పాలి.

# ఏ మొహం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు

**- కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన యూత్ సభ్యులు**

**- సోషల్ మీడియాలో చేరికలపై పంచాయతి**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 14 – ప్రపభాతవార్త:** గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమను ఇబ్బందులకు గురి చేసి దాడులకు పాల్పడిన బీఆర్ఎస్ నాయకులను, కౌన్సి లర్లను పార్టీలో చేర్పించుకోవద్దని, ఏ మొహం పెట్టుకొని వారు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కొత్తగూడెం యూత్ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. మున్సి పాలిటీ చైర్‌పర్సన్ పదవి కోసం, కొందరు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో డబ్బులు సంపాదించు కోవడం కోసమే పార్టీలో చేరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్బందులు పెట్టిన బీఆర్ఎస్ కౌన్సి లర్లతో ఎంపీ ఎన్నికల్లో మేమంతా ఎలా కలిసి పనిచేయాలని ప్రశ్నించారు. గో బ్యాక్ కౌన్సి లర్లు అంటూ నినదించారు. వారు పార్టీలోకి చేరడం తమకు ఏమాత్రం ఇష్టం లేదని, ఏ మొహం పెట్టుకొని పార్టీలో చేరారంటూ నిలదీశారు. మీరు మా పార్టీలోకి రావొద్దు.. పదవుల కోసమే మీరు వస్తున్నారు తప్ప పార్టీ బలోపేతానికి మాత్రం కాదు... మేమంటే పడని వాళ్ళు మా పార్టీ ప్రతిష్టను భంగం కలిగించడానికే వస్తున్నారని, అధికారం ఉన్న పార్టీలో జంపింగ్ చేయడం వీరికి పరిపాటిగా మారుతోందని ఆరోపించారు. ఓటర్లు కూడా వీరిని నమ్మరని, అధినాయకత్వం కూడా దీన్ని ఆలోచించుకొని ఇలాంటి వారిని పార్టీలో చేర్చుకోవదన్నారు. కాంగ్రెస్ పార్టీలో వారు ఉండొద్దు, కొనసాగవద్దని, వారు ఏ పార్టీ నుంచైతే వచ్చారో వారు మరలా అదే పార్టీలోకి వెళ్లిపోవాలన్నారు. డబ్బులు ఇస్తే ఏ పార్టీలోకిఅంటే ఆ పార్టీలోకి వెళ్లిపోతారని అన్నారు. కౌన్సి లర్లు వెనక్కి వెళ్లకపోతే తాము నిరాహార దీక్షలు చేయడానికి కూడా వెనకాడ బోమని నాయకులు హెచ్చరిస్తున్నారు.

### సోషల్ మీడియాలో చేరికలపై పంచాయతి

సోషల్ మీడియాలో ఎక్కువగా వైరల్ అవుతున్న విషయం... "వనమా ఇల్లు పచ్చగా ఉంటే అక్కడ మేశారు... ఇప్పుడు భట్టి ఇల్లు పచ్చగా కనిపించింది. ఇక్కడ మేస్తారు.. రేపు ఇంకో చెట్టు కింద పచ్చగా ఉంటే అక్కడ మకాం వేసానతరు. వీళ్లపైన కూసానతరు... అప్పుడు వాళ్ల ఫిరాయింపులను ప్రోత్సహించి సంకలు గుద్దుకుంటారు... ఇప్పుడు వీళ్ల ఫిరాయిం పులను ప్రోత్సహించి వీళ్ల సంకలు గుద్దుకుంటున్నారు. ఎవరికి ఏమీ నష్టం రాదు. రేపు మున్సి పాలిటీలో ప్రజలంతా వీరికి తిరుగుట పాపమనిపిస్తే అప్పుడు తెలిసొస్తుంది. వాళ్ల ధీమా ఓటుకు మూడు నుంచి రూ.5 వేలు పంచుతామని, ప్రజలంతా తీసుకొని ముంచితే దూల తిరిపోద్ది..." అంటూ పార్టీ మారిన కౌన్సి లర్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు... అయినా పెద్దపెద్ద వారే పార్టీలు మరగా లేనిది... బుడ్డ నాయకులు కౌన్సి లర్లు మారితే ఏమవుతుందని ఇంకొకరు కామెంట్లు పెడుతున్నారు. పార్టీలో మారే వారితో తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని కూడా చెప్తున్నారు. జనాలను పీడిస్తున్న టీఆర్ఎస్ నాయకుల నుంచి కాపాడుకోవాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం జరిగిందని, కానీ ఇక్కడ మళ్లీ జనాలను పీడిస్తున్న టీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ చేర్చుకోవడం జరిగిందని, ఇలా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కండువాలు కప్పుకొని మళ్లీ మనల్ని మోసం చేయడానికి వస్తున్నారు. కాబట్టి మనమందరం కూడా జాగ్రత్త వహించి వారికి తగిన బుద్ధి చెప్పాలని సోషల్ మీడియా వేదికగా చర్చించుకుంటున్నారు.

# ఫైర్ బ్రాండ్‌కు రాజ్యసభ సీటు

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో మొత్తం మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఇందులో కాంగ్రెస్కు ఉన్న ఎమ్మెల్యేల బలం ప్రకారం రెండు రాజ్యసభ స్థానాలు ఆ పార్టీ గెలుసుకోనుంది. మూడవ స్థానం బి ఆర్ఎస్ గెలుచుకోనుంది . కాంగ్రెస్కు అవకాశం ఉన్న రెండింటిలో గారపాటి రేణుకా చౌదరి , అనిల్ కుమార్ యాదవ్ పేర్లు ఖరారు చేశారు. రెండు స్థానాలకు గాను రెండు నామినేషన్లు దాఖలు చేస్తున్నందున వారి ఎన్నిక లాంఛనమే అని చెప్పవచ్చు. ఈనెల 27వ తేదీన రాజ్యసభకు ఎన్నికలు జరగనున్నాయి.

**రెండు సార్లు ఖమ్మం ఎంపీగా గెలిచిన రేణుక...**

రేణుక చౌదరి రెండుసార్లు ఖమ్మం ఎంపీగా విజయం సాధించారు .రెండు పర్యాయాలు కేంద్ర మంత్రిగా పనిచేశారు. ఎన్టీఆర్ ప్రభుత్వం ఉండగా ఆమె రెండుసార్లు రాజ్యసభకు ఎన్నిక కాగా , ఆ తర్వాత మరో రెండు సార్లు ఆమె రాజ్యసభకు ఎన్నికయ్యారు. మొత్తం రెండు సార్లు పార్లమెంటుకు, నాలుగు సార్లు రాజ్యసభకు ఆమె ఎన్నికయ్యారు.

**మిలటరీ కుటుంబంలో పుట్టిన రేణుక..**

మిలటరీ ఎయిర్ కమాండర్ కె .ఎస్ .రావు , వసుంధర రావు దంపతులకు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో 1954 ఆగస్టు 13న రేణుక చౌదరి జన్మించారు. ఆమె కర్ణాటక యూనివర్సిటీ బెంగుళూరులో మాస్టర్ డిగ్రీ చదివారు. రాజకీయంగా ఎవరినైనా ఎదిరించి ధైర్యంగా మాట్లాడే ఫైర్ బ్రాండ్ గా , పేరు ఉన్న రేణుకా చౌదరి తాను ఖమ్మం జిల్లా ఆడబిడ్డనని ఎప్పుడు చెబుతుంటారు. మళ్లీ ఇప్పుడు రాజ్యసభకు వెళ్లబోతున్నారు.

**పార్లమెంటు సీటు కోసం పోరాడి రాజ్యసభకు**

రేణుకా చౌదరి ఖమ్మం లోక్ సభ స్థానం తనకే కేటాయించాలని పట్టుబట్టారు. కానీ ఆమెకు రాజ్యసభ సీటు ఖాయమైంది. రేణుకా చౌదరికి ఐదు రోజుల క్రితమే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఫోన్ చేసి నువ్వు నాతో పాటే రాజ్యసభకు వస్తున్నావు అన్నట్లు సమాచారం. దాంతో ఆమె ఖమ్మం పార్లమెంటు సీటుపై ఆశలు వదులుకొని రాజ్యసభకు నామినేషన్ వేసే పనిలో పడ్డారని సమాచారం.

**ఖమ్మం పార్లమెంటుకు రేణుక అడ్డు తొలగింది..**

మొన్నటి వరకు నేను ఖమ్మం ఆడబిడ్డను సోనియమ్మ , ప్రియాంక పోటీ చేయకుండా ఉంటే , ఖమ్మం నుంచి నేనే పోటీ చేస్తాను అని ఆమె ఇప్పటికే ప్రకటించారు. పోటీ చేయకుండా నన్ను ఎవరు అడ్డుకోరు అని కూడా ఆమె ధీమాగా చెప్పి, అదే స్థాయిలో పార్లమెంట్ సీటు కోసం ప్రయత్నాలు కూడా చేశారు. కాగా ఆమెకు రాజ్యసభ టికెట్ కేటాయించడంతో ఇక ఖమ్మం ఎంపీ టిక్కెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్న ఆశావహులకు ఆమె అడ్డు తొలగినట్లు అయింది. ఇక కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఎవరికి దక్కనుందో చూడాలి. సీటు కోసం హేమాహేమీలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఖమ్మం సీటు మంత్రుల బంధువులకు ఇస్తారా, లేక కాంగ్రెస్ కోసం సుదీర్ఘకాలం నిబద్ధతతో పని చేసిన వారికి కేటాయిస్తారా, వేచి చూడాలి.

# జిమ్ చేస్తూ గుండెపోటుకు గురై వ్యక్తి మృతి

**ఖమ్మంలో తీవ్ర విషాదం**

**ఖమ్మం క్రైమ్,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** జిమ్ చేస్తూ ఉండగా ఒకసారిగా గుండెపోటుకు గురై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఖమ్మంలో బుధవారం చోటుచేసుకుంది. ఉదయాన్నే సుమారు 50సంవత్సరాల వయస్సు కలిగిన ఓ వ్యక్తి ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద తొలుత వాకింగ్ చేశాడు. అనంతరం అక్కడే ఉన్న జిమ్ పరికరాలుపై జిమ్ చేస్తూ ఉండగా చాతిలో నొప్పి వస్తుందంటూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు సమీపంలో ఉన్న కొందరు వాకర్స్ ఆ వ్యక్తి కింద పడిపోవడాన్ని గమనించి, కొందరు 108వాహనానికి ఫోన్ చేయగా, మరికొందరు అతన్ని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. 108 వాహనం వచ్చే లోపే ఆ వ్యక్తి విగత జీవిగా పడి ఉండటం పలువురిని కంటతడి పెట్టించింది. ఉరుకుల పరుగుల జీవితంలో ఏ క్షణం ఏం జరుగుతుందో కూడా తెలియని దుస్థితి నేటి సమాజంలో ఏర్పడింది. కొంత కాలం ఆరోగ్యాన్ని కాపాడుకొని తమ జీవనాన్ని కొనసాగించాలని వాకింగ్‌కు వస్తే మృత్యువు అక్కడ కూడా వదిలిపెట్టలేదు. జరిగిన ఘటన చూసిన పలువురు వాకర్స్ గుండెల్లో వణుకు పుట్టించింది. ముందస్తుగా ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా దక్కాల్సి న వరకే ఫలితం ఉంటుందని పలువురు చర్చించుకోవడం విశేషం. జిమ్ చేస్తున్న సమయంలో గుండెపోటుకు గురై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన తీవ్ర విషాదం నింపింది. మృతుని ఆచూకీ తెలియాల్సి ఉంది.

## అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత

రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:



అజ్ఞాత వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన ఇది. పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి రఘు నాథపాలెం మండలం చింతగుర్తి గ్రామం నుండి ఆటోలో తరలిస్తున్న ఏడు క్వింటాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రేషన్‌డీలర్ రాంబాబు అందుకు సహకరించిన ఆటో డ్రైవర్ రాములు, కృష్ణ అనేవారిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సుబ్బారావు అకాల మరణం

ఎర్రుపాలెం,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :



ఎర్రుపాలెం మండల రిపోర్టర్ కోనా రమేష్ తండ్రి బనిగండ్లపాడు గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయులు కోనా సుబ్బారావు బుధవారం సాయంత్రం అకాల మరణం పొందారు. ఈ సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చూకూరాలని శోకతప్త హృదయాలతో ఉన్నారు.

## అగ్నికి ఆహుతైన కారు



ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:

ఇల్లెందు మండలం నిజాంపేట మహబూబాద్ ప్రధానరహదిరిలో ఒక్కసారిగా కారులో నుంచి మండలు ఎగిసిపడ్డాయి. గమనించిన ప్రయాణికులు వెంటనే కారు నుంచి దిగడంతో ఎటువంటి ప్రాణాపాయం జరగలేదు. ఇదిలే ఉంటే కారులో షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదానికి కారణం కావచ్చని అందరూ భావిస్తున్నారు. ఏది ఏమైనా ఎటువంటి ప్రాణాపాయం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. వేసవి సమీపిస్తున్న సమయంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం లేకపోలేదు. ఇటీవలే ఇల్లెందు మండలం లలితాపురం సమీపంలో సైతం లారీ అగ్నికి ఆహుతైన విషయం అందరికీ తెలిసిందే.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:

ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతిచెందిన సంఘటన ఇది పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా వున్నాయి, రఘునాథపాలెం గ్రామానికి చెందిన బాణోతు వీరన్న (18) అనే విద్యార్థి ఇంటర్ చదువుతున్నాడు. బల్లేపల్లి శివారు ఇల్లందు రోడ్డులో బుధవారం టిప్పర్ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు తన మిత్రుడికి చెందిన ద్విచక్ర వాహనాన్ని తీసుకొని ఖమ్మం వైపు వస్తుండగా మలువు వద్ద టిప్పర్‌కింద పడిపోవడంతో తల, కాళ్లు నుజ్జునుజ్జు అయి మృతిచెందాడు. సమాచారం తెలిసినవెంటనే మృతిని తల్లి అక్కడికి చేరుకొని బోరున విలపిస్తున్న తీరు పలువరును కలచివేసింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

### రేణుకాచౌదరి రాజ్యసభ సభ్యురాలిగా ఎంపిక పట్ల హర్షం



వైరా, ఫిబ్రవరి14,ప్రభాతవార్త:

కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకాచౌదరి రాజ్యసభ సభ్యురాలిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేయడం పట్ల హర్షం ప్రకటిసూనత వైరాలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి కార్యదర్శి, టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ కోకన్వీనర్ కట్ల రంగారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. రేపు మధ్యాహ్నం ఒంటిగంటలకు హైదరాబాద్‌లో అసెంబ్లీ ప్రాంగణంలో రాజ్యసభ సభ్యురాలిగా నామినేషన్ వేసిన సందర్భంగా వైరా నుండి భారీస్థాయిలో కార్యకర్తలు బయల్దేరి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. రాజ్యసభ సభ్యురాలిగా ఎంపిక చేసిన సందర్భంగా సోనియాగాంధి, రాహుల్‌గాంధి, మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిలకు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు, రేచర్ల పుల్లయ్య, నంద్రు నాగరాజు, గుత్తికొండ వీరబాబు, యామాల భాస్కర్, కంభంపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

## 16న జరిగే పారిశ్రామిక బంద్, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి



వైరా, ఫిబ్రవరి14,ప్రభాతవార్త:

వైరాలో భారత్ పరిశ్రమ యొక్క బంద్ గ్రామీణ బంద్ పోస్టర్లను ఆవిష్కరించారు. బంద్‌ను ఉద్దేశించి ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలా అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు షేక్ ఖాసిం మాట్లాడుతూ నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాల్లో పది సంవత్సరాల కాలంలో రైతాంగం, కార్మిక వర్గం, నిరుద్యోగం పరిశ్రమలు పూర్తిగా దెబ్బతిన్నాయని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు కాలేదని, నల్లధనాన్ని వెలికితీసి ప్రజలకు బ్యాంకుల్లో ప్రతి మనిషికి రూ.15లక్షలు ఇస్తానని దేశవ్యాప్తంగా బ్యాంకు అకౌంటులో మీరు ఓపెన్ చేసుకోండని ప్రజలకి వాగ్దానం ఇచ్చి అమలు చేయలేదని కోరారు. ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకుంటున్నానని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని, మళ్లీ అమలు కోసం రైతాంగం 200 రైతు సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీకి బయల్దేరారని, రైతాంగ ఉదనయమాలను అనిచివేయాలని ఢిల్లీ చుట్టూ 15 జిల్లాలో 144 సెక్షన్ పెట్టి మళ్లీ కేంద్ర ప్రభుత్వం రైతుల పైన లాఠీ చార్జీలు అనేక కేంద్ర బలగాలు పోలీసులు తోటి రైతాంగ ఉద్యమాన్ని అనిచివేయాలని ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రైతు కూలి సంఘం జిల్లా నాయకులు పఠాన్ ఖాసింఖాన్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు బానోతు కిషన్, డివిజన్ నాయకులు బంటు లచ్చన్న, ఇస్లావత్ కృష్ణ ఆంగోతు భావ, భూక్యా శంకర్, గుగులోతు దసురు, చల్లా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. .

## ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై మోడీ ప్రభుత్వ తీరు, ప్రజాస్వామ్యంపై దాడి

కొణిజర్ల, ఫిబ్రవరి14,ప్రభాతవార్త:

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల16న గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమానికి పిలుపులో భాగంగా గత రెండు రోజులుగా ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై మోడీ ప్రభుత్వం అమానుషంగా ప్రవర్తించిన తీరుపై బుధవారం కొణిజర్ల మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టి మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కక్షగట్టి ఢిల్లీ సరిహద్దులో రైతులపై అమానుషంగా దాడి చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని, కేంద్ర ప్రభుత్వం వ్యవస్థలపై నిరంకుశమైన చర్యలకు పాల్పడుతుందని, ఇట్టి ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పలు

# నేరాలు-దారుణాలు

## గంజాయి మత్తులో యువకుల హల్‌చల్






బోనకల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో గుర్తు తెలియని ముగ్గురు యువకులు గంజాయి మత్తులో ఆటోను ప్రమాదకరంగా నడుపుతూ గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలానికి చెందిన రాజకీయ నాయకుల వాహనానికి అడ్డుగా నిలిపి దుర్భషలాడారు. గ్రామస్తులు అడ్డుకుని ముగ్గురిని నిలువరించారు. గంజాయి మత్తులో వింతగా ప్రవర్తించిన వారిని అదుపులోకి తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను కోరారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

కల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు తెదల సుబ్బమ్మ (105) బుధవారం మృతిచెందారు. పెద్దకోరుకొండి మత్స్యసహకార సంఘంలో సభ్యురాలిగా ఉన్న సుబ్బమ్మకు కుమార్తె ఉండగా, భర్త పది సంవత్సరాల క్రితం మృతిచెందారు. సుబ్బమ్మ మృతిపట్ల మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా చేపల సొసైటీ మాజీ చైర్మన్ మర్సకట్ల బాలరాజు (శౌరి), ప్రముఖ వైద్యులు వేము గంగరాజు, కాంగ్రెస్ నాయకులు మాదిరాజు అన్నమరాజు, దేవరపు అబిలాష్, మచ్చా వెంకటేశ్వరరావు, గ్రామ ప్రముఖులు, గ్రామస్తులు తదితరులు సందర్శించి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.

### కల్లూరు డిటీగా మురళీధర్‌రావు బాధ్యతలు స్వీకరణ

కల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



ఉన్నతాధికారుల బదిలీల్లో భాగంగా కల్లూరు తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా ఖరీదు మురళీధర్‌రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది మురళీధర్‌రావుకు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళ మెడలో గొలుసు లాక్కెళ్లిన దొంగ

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:

మండలంలోని శ్రీనగర్‌కాలనీ 5వ లైన్‌లో నివాసం ఉంటున్న శారద అనే మహిళ బుధవారం ఉదయం 6 గంటలకు ఉదయం ఇంటిముందు వాకిలిని శుభ్రం చేస్తుంది. ఆ సమయంలో గస్తీకాసిన దొంగ మహిళ మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును లాక్కెళ్లాడు. ఇది గమనించిన స్థానికుడు సదరు దొంగను వెంబడించాడు. అయినా దొరకలేదు. దీంతో సదరు దొంగ మొర్రేడు వాగు వైపుగా పరారయ్యాడు. ఈ విషయంపై బాధితురాలు లక్ష్మీదేవిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. లక్ష్మీదేవిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రైతు సంఘాలు పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల16న గ్రామీణ భారత్ బంద్‌లో ప్రతిఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను బ్యాంకు
# అధికారులు త్వరితగతిన గ్రౌండ్‌చేసి పూర్తి చేయాలి

**- ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ ఆదేశం**

*భద్రాచలం, ఫిబ్రవరి 14 - (ప్రభాతవార్త):*
జిల్లాలోని ట్రైకార్‌కి సంబంధించిన లబ్దిదారుల యూనిట్లు 104 పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సంబంధిత బ్యాంకు అధికారులు త్వరితగతిన గ్రౌండ్ చేసి పూర్తి చేయాలని ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ సంబంధిత బ్యాంకు అధికారులను ఆదేశించారు. బుధవారం ఐటీడీఏలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని బ్యాంకు మేనేజర్లు, ఎంపీడీవోలతో ట్రైకార్‌కు సంబంధించిన యూనిట్ల గ్రౌండింగ్, ట్రైకార్‌కు కొత్తగా ఎంపికైన లబ్దిదారుల బ్యాంకు ఖాతాలు తెరవడానికి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ట్రైకార్ రుణాలు గ్రౌండింగ్ చేసే 104 యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సంబంధిత బ్యాంకు అధికారులు త్వరగా కంప్లీట్ చేయాలని, కొత్తగా ట్రైకార్‌కు సంబంధించిన లబ్దిదారులకు 709 మందికి బానయంకు ఖాతాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి త్వరితగతిన ఖాతాలు తెరవాలని, అలాగే 2020-21, 2021-22 సంవత్సరానికి సంబంధించి ట్రైకార్ యూనిట్లను గుర్తించడానికి వచ్చే వారంలో ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా బ్యాంకు అధికారులకు ఆదేశించారు. ఎస్వో సురేష్‌బాబు,లీడ్ బ్యాంకు మేనేజర్ రాంరెడినడ, ఇతర బ్యాంకు అధికారులు ములకలపల్లి ఎంపీడీవో భారతి, పర్యవేక్షకులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

*భద్రాచలం, ఫిబ్రవరి 14 - (ప్రభాతవార్త):*



మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నియమాలు పాటించకుండా ప్రమాదాలకు కారణమైతే కఠిన చర్యలు ఉంటాయని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. ఇటీవల కాలంలో మద్యం సేవించి వాహనాలు నడిపి పోలీసులకు పట్టుబడి, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనదారులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో బుధవారం భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లలో కౌనిసలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ... మైనర్లు వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండా వాహనాలు నడిపినా, నంబర్ ప్లేట్ తొలగించినా ఇకపై కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని, మృతుడిపై ఆధారపడిన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. భద్రాచలం పట్టణంలో మైనర్ల డ్రైవింగ్‌పై నిఘా తీవ్రతరం చేశామని, వాహన యజమానులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని అన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ట్రాఫిక్ ఏఎస్సై శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నంబర్‌ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

*భద్రాచలం, ఫిబ్రవరి 14 - (ప్రభాతవార్త):*



వాహనాల నంబర్ ప్లేట్ సరిగా లేని వాహనదారులపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ హెచ్చరించారు. బుధవారం భద్రాచలం పట్టణంలో వాహనాలను తనిఖీ చేపట్టి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... కొందరు వామనదారులు వాహనాల నంబర్లు ట్యాంపరింగ్ చేస్తున్నారన్నారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. నంబర్ ప్లేట్లు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత వాహనదారులపై ఉందన్నారు. నంబర్ ప్లేట్ లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర ఆలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

*పాలకుర్తి, ఫిబ్రవరి14 (ప్రభాతవార్త) :*
పాలకుర్తి మండలకేంద్రంలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వసంత పంచమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చండికాదేవి అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

## ఖమ్మం టౌన్ ఏసీపీగా రమణమూర్తి

**రూరల్ ఏసీపీగా తిరుపతిరెడ్డి**

*ఖమ్మం,ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త :*




త్వరలో జరగనున్న లోక్‌సభ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పలువురు పోలీస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల ుబుధవారం జారీ చేసింది. ఖమ్మం జిల్లాలోని ముగ్గురు ఏసీపీలు బదిలీలు అయ్యారు. ఖమ్మం టౌన్ ఏసీపీగా పనిచేస్తున్న ఎస్పీ హరికృష్ణ బదిలీపై సికింద్రాబాద్ సైబర్ సెక్యూర్టీ బ్యూరోకు బదిలీ కాగా ఆయన స్థానంలో కొత్తగూడెం చెందిన ఎస్పీ రమణమూర్తి ఖమ్మం ఏసీపీగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ ఏసీపీగా పనిచేస్తున్న బస్వారెడ్డి బడ్జెట్ నిజామాబాద్ వెళ్ళారు. మంచిర్యాలకు చెందిన తిరుపతిరెడ్డి ఖమ్మం రూరల్ ఏసీపీగా రానున్నారు. అదే విధంగా ఖమ్మం ఏసీపీ సీటీసీగా బాధ్యతలు నిర్వహిస్తున్న టీ కృపాకర్ సికింద్రాబాద్‌కు బదిలీపై వెళ్ళారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు ఏసీపీలు బద్వేల్ అయ్యారు. ఖాళీ అయిన స్థానాలలో 2రోజులలో బాధ్యతలు చేపట్టినన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరో 95మంది డీఎస్పీల బదిలీలు, కొంతమందికి పోస్టింగ్ మరి కొంత మందికి డీజేపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

## చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

*పాలకుర్తి, ఫిబ్రవరి14 (ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం పెద్దతండా కె గ్రామ వాస్తవ్యులు లావుడ్య సురేష్‌నాయక్ అనారోగ్యంతో మరణించగా సేవచేయాలని ధృక్పథంతో మానవీయ కోణంతో వారి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి 50కేజీల బియ్యంతోపాటు రూ.2వేలు ఆర్థికసాయంను శ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ ధర్మం పరిరక్షణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అందచేశారు. ట్రస్టు అధ్యక్షుడు బానోతు మహేందర్‌నాయక్, సభ్యులు భూక్య శ్రీనునాయక్, ట్రస్టు ఉపాధ్యక్షులు గుగులోతు వీరేష్‌నాయక్, ప్రధాన కార్యదర్శి లకావత్ వెంకట్‌నాయక్, సంయుక్త కార్యదర్శి లకావత్ నాగరాజు నాయక్, కోశాధికారి కునుసోత్ విజయ్ నాయక్, లావుడ్య దేవానాయక్, సీనియర్ నాయక్‌ధరావత్ యాకూబ్ నాయక్, బీఆర్ఎస్ మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు లావుడ్య లలిత దేవేందర్ నాయక్, కొండాపురం ఎంపీటీసీ శ్రీనునాయక్, బానోతు సురేందర్ నాయక్, ధరావత్ సంతోష్, బానోతు నరేష్‌నాయక్ పాల్గొన్నారు.

## ఉత్తర ప్రాంత తెలంగాణ విద్యుత్తు సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- పది జిల్లాల పరిధిలో ఫోరం చక్కటి వేదిక**

**- 489 పరిష్కార దిశగా కేసులు**

**- విద్యుత్తు చౌర్యం మీదనే ప్రత్యేక దృష్టి**

**- వినియోగదారుల ఫోరం చైర్మన్ తిరుమలరావు**

*రఘునాథపాలెం (ప్రభాతవార్త), ఫిబ్రవరి 14:*
గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారులను దృష్టిలో పెట్టుకొని విద్యుత్తు వినియోగంలో తలెత్తుతున్న సమస్యల పరిష్కారానికి ఫోరం చక్కటి మార్గమని తెలంగాణ ఎన్‌పిడిసియల్ విద్యుత్తు వినియోగదారుల ఫోరం చైర్మన్ కామినేని తిరుమలరావు అన్నారు. బుధవారం రఘునాథపాలెం మండలం మంచుకొండ సబ్‌స్టేషన్‌లో జరిగిన విద్యుత్తు వినియోగదారుల అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఉత్తర ప్రాంత తెలంగాణ విద్యుత్తు సమస్యల పరిష్కారమే ధ్యేయం అన్నారు. విద్యుత్తు పంపిణీ సంస్థ పది జిల్లాల పరిధిలో ఫోరం వివిధ వేదికలు నిర్వహించి 489 కేసులు పరిష్కారం దిశగా కనుగొన్నామని వివరించారు. మరో 123 సమస్యలు పరిష్కారం చూపాల్సి వుందని కోర్టుకేసులు విద్యుత్తు చౌర్యం మినహా వివిధ సమస్యలకు ఇలాంటి వేదికల్లో పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రధానంగా వినియోగదారులు ఎలాంటి రుసుము చెల్లించకుండానే ఫోరం ద్వారా ఉచితంగా పరిష్కరించుకోవచ్చుని పేర్కొన్నారు. వినియోగదారులకు ఇబ్బంది కలిగించిన విద్యుత్తు శాఖ ఉద్యోగుల ద్వారా రు.1,53 లక్షల 70వేల అపరాధ రుసుము వసూలు చేసి చెల్లించడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో వినియోగదారులు ఇంటినుండే ఫోను ద్వారా, ఈ మెయిల్, ఆన్‌లైన్, వాట్సప్‌ద్వారా ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. ఒకవేళ ఫోరం ఇచ్చిన తీర్పు నచ్చని ఎడల విద్యుత్తు నియంత్రణ మండలి విద్యుత్తు అంబుడ్స్ మెన్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. వినియోగదారుల సందేహాలకు నిత్యం ఏర్పాటుచేసిన చరవాణి నంబర్లు 9440811299, 8333392840, 9491307004 నేరుగా సంప్రదించవచ్చని తిరుమలరావు వెల్లడించారు. ఈ అవగాహన సదస్సులో యస్ఇ ఎ.సురేందర్, డిఇలు నంబూరి రామారావు, బాబూరావు సభ్యులు నరేందర్, చరణ్‌దాస్ ఎడిఇ సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె
# గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేద్దాం

*బోనకల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతి ఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి ఈనెల 16న దేశ వ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి 10 సంవత్సరాలు పూర్తి అయిందని, రైతాంగ, కార్మిక వర్గ ప్రజల సమస్యలు పరిష్కరించలేదన్నారు. అచ్చే దిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మ నిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చినా ఏమీ ఒరగలేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నేడు ఉద్యోగ కల్పన పూర్తిగా పడిపోయిందని, నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయాయన్నారు. ప్రపంచలోని 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111 స్థానంలో ఉందని పేర్కొన్నారు. మానవ అభివృద్ధి 191 దేశాల్లో భారత్ 132 స్థానంలో ఉందన్నారు. హ్యాపినెస్ ఇండెక్స్ ప్రకారం సంతోష జీవన సూచి 2023 ప్రకారం 180 దేశాల్లో భారత్ 160వ స్థానంలో ఉందన్నారు. బిజెపి నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయన్నారు. 2023లో పాలకులు, కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంక్ రుణాలను మాఫీ చేశారని, 2019-2022 మధ్య కాలంలో ఒక్కశాతంగా ఉన్న బడా కార్పొరేట్ల వాస్తవ ఆదాయం 30శాతం వృద్ధి చెందిందన్నారు. పేదల వాస్తవ ఆదాయం 11 శాతం పడిపోయిందని, ధరలు నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వ హాయంలోనే ధరలు కనివిని ఎరుగనీ రీతిలో 30 నుంచి 56 శాతం పెరిగాయన్నారు. పెట్రోల్ ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పన్నుల వాగాను 243 శాతం పెంచిందని తెలిపారు. ఉద్యోగాలు అందుబాటులో లేనందున స్వయం ఉపాధిలో సరైన వేతనం లేని కార్మికు కుటుంబాలు పెరిగాయన్నారు. స్విస్ బ్యాంక్ నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంక్ ఖాతాల్లో రూ.15 లక్షలను డిపాజిట్ చేస్తామన్న మాటలు మరిచిపోయారన్నారు. మోడీ విధానాల వల్ల మధ్యతరగతి ప్రజల జీవితాలు అతుకుల బతుకులు మారాయన్నారు. ప్రతిఒక్కరూ ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ, తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్‌నగర్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా గణపురం నగేష్

*బచ్చన్నపేట, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :*




డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని గోపాల్‌నగర్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ వేయగా అధ్యక్షునిగా గణపురం నగేష్, ఉపాధ్యక్షులుగా నీల జంపయ్య, పిట్టల రాములు, ప్రధాన కార్యదర్శిగా పులుగం నాగభూషణం, కార్యదర్శిగా పస్తం తిరుపతయ్య, మామిడాల నరసింహులు, కోశాధికారిగా పోల బాలరాజు ఎన్నికయ్యారు. యూత్ కమిటీ అధ్యక్షులుగా నీల నవీన్, మహిళా కమిటీ అధ్యక్షులుగా గంగరబోయిన రాజమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమన్వయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా గోపాల్‌నగర్ కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గణపురం నగేష్ మాట్లాడుతూ గ్రామంలోని కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను కలుపుకుపోతూ మండలంలోని గోపాల్‌నగర్ నుంచి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి అత్యధిక ఓట్లు వేయించామని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇంకా అధిక ఓట్లను వేయించే బాధ్యత మాదేనని తెలిపారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు అల్వాల ఎల్లయ్య, నల్లగోని బాలకిషన్‌గౌడ్, జిల్లెల్ల దయాకర్‌రెడ్డి, నూకల బాల్‌రెడ్డి, బొమ్మెర్ల వేణు వందన, ఈదులకంటి వెంకట్‌రెడ్డి, బండకింది హరిబాబు, నిడిగొండ శ్రీనివాస్, రామిని మదన్మోహన్, బత్తిని వెంకటేశ్‌గౌడ్, గార్లపాటి మహిపాల్‌రెడ్డి, గోపాల్‌నగర్ నాయకులు వల్లాల సత్యనారాయణ, యాదగిరి, కరుణాకర్, రామదాసు, నర్సింహులు, వద్ది ఎల్లయ్య, కిష్టయ్య, రాందాసు, యాదగిరి పాల్గొన్నారు.

## భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలి

*నల్లబెల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



ఈ నెల 16న గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని సిపిఎం మండల నాయకులు కడియాల మనోహర్, సిఐటియు నాయకుడు బయ్య కుమార్ కోరారు. మండల కేంద్రంలోని వివిధ దుకాణాల యజమానులకు ఈ సమ్మెకు సహకరించాలని కోరుతూ బుధవారం కరపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిఎస్టీ పేరుతో కేంద్ర ప్రభుత్వం కొన్ని సరుకులపై అధిక పన్నులు విధించి సామాన్య మానవుడి నడ్డి విరుస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్క పండించిన పంట గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ స్థలాలను ప్రైవేటు కంపెనీలకు దారాదత్తం చేయడం లాంటి ప్రజావ్యతిరేక విధానాలక పాల్పడడమే కాకుండా మోడి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విషయంలో పూర్తిగా విఫలమైందన్నారు. వెంటనే పంట బీమా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు రైతు కూలీ సంఘాలు కిసాన్ మోర్చా యువజన సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఈ నెల 16న గ్రామీణబంధు నిర్వహించడం జరుగుతుందని ఈ బందును అన్ని వ్యాపార వాణిజ్య సంఘాలు సహకరించి విజయవంతం చేయాలని వారు కోరారు.




## గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి



*బోనకల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని మండల కేంద్రంలో అఖిల పక్ష రాజకీయ, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ, కార్మిక వర్గ ప్రజల సమస్యలు పరిష్కరిచండం లేదన్నారు. భారత్ వెలిగి పోతుందని, అచ్చే దిన్, విశ్వగురు, మేకిన్ ఇండియా వంటి నినాదాలు ఇచ్చి ప్రజల మభ్య పెడుతున్నాయని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంది కాని, నిరుద్యోగం గడిచిన 50 సంవత్సరాల కంటే గరిష్టంగా ఉందని మానవ అభివృద్ధి సూచిలో దేశస్థానం ఆఫ్రియా దేశాల కంటే దిగువ స్థాయిలో ఉందన్నారు. దేశాని, దేశ ప్రజలను మోడీ మోసం చేసి తన మిత్రులైన ఆదానీ, అంబానీలకు దోచి పెడుతున్నాడని ఈ విధానాన్ని నిరసనగా ఈనెల 16న దేశవ్యాప్త సమ్మె జరుగుతుందన్నారు. ఈ సమ్మెలో ప్రజలు కార్మికులు, కర్షకులు అందరూ పెద్దఎత్తున పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష రాజకీయ, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు బోయినపల్లి వీరబాబు, గాలి దుర్గారావు, రావుట్ల సత్యనారాయణ, బంధం శ్రీనివాసరావు, గూడ నర్సింహా శాస్త్రి, మండేపూడి గోర్కె, గవీదు సైదులు, బూర్గుల అప్పారావు, ఉదారపు నాగేశ్వరరావు, గారపాటి వెంకటేశ్వరరావు, ఆకెన పవన్, హరిచారిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన మధుబాబు

*బోనకల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



బోనకల్ మండల పోలీసు స్టేషన్ నూతన ఎస్‌ఐగా కడగండ్ల మధుబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్‌ఐకు బదిలీపై వెళ్లుతున్న ఎస్‌ఐ సాయికుమార్ పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతించారు. ఈ సందర్భంగా నూతన ఎస్‌ఐ మధుబాబు మాట్లాడుతూ ఇప్పటిదాకా ఇక్కడ పని చేసిన సాయికుమార్ బదిలీపై వెళ్లగా మహబూబాబాద్ జిల్లా నుంచి బదిలీపై తానుబోనకల్ వచ్చినట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనికి మండలంలో ఉన్న వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సహకరించాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపిక

*నెక్కొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



మండలం లోని రెడ్లవాడ గ్రామంలో గల ఆర్‌డిఎఫ్ పాఠశాలలో చదువు తున్న విద్యార్థులు మూడు ముఖేష్, బానోతు కళ్యాణి రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికయ్యారు. కాగా బుదవారం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు. ప్రధానోపాధ్యాయులు చేరాలు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైయిర్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి అవార్డుకు ఎంపిక అవడం అభినందనీయమన్నారు. బాబురావు, ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు పాల్గొన్నారు.

## పీవీకే భూగర్భగనిని సందర్శించిన ఐఎన్‌టీయూసీ నేతలు



కొత్తగూడెం, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: ఏరియాలోని పీవీకే5 గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ భూగర్భగనిలో దిగి పరిశీలించారు. మ్యాన్ రైడింగ్ సౌకర్యం లేకపోవడంతో కార్మికులు నడక భారాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై గని మేనేజర్‌ను సంప్రదించగా మ్యాన్ రైడింగ్ పనులను పూర్తి చేయడానికి అవసరమైన మ్యాన్ పవర్ డ్యూటీలకు రాకపోవడం వల్ల మూడు షిఫ్టుల్లో పనులను పెట్టలేక పోతున్నామని అన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికితీసుకెళ్లామన్నారు. ఆయన వెంట చిలక రాజయ్య, బోరింగ్ శంకర్, అండర్ మేనేజర్ పంకజ్‌దాస్ ఉన్నారు.

## దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఎస్‌వో రమణారెడ్డిని బదిలీ చేయాలి



కొత్తగూడెం, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: కొత్తగూడెం ఏరియాలో దీర్ఘకాలికంగా విధులు నిర్వహిస్తున్న సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డిని వెంటనే బదిలీ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి హెడ్డాఫీస్ ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణలో ఉత్పత్తి విభాగంలో పనిచేసే అధికారులను నియమించరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ యూనీఫాం లేని అధికారులను నియమించడం సరైది కాదన్నారు. ఏరియా సెక్యూరిటీ అధికారిగా కొనసాగుతున్న రమణారెడ్డి కాలపరిమితి అయిపోయిన వెంటనే బదిలీ చేయకపోవడం వల్ల ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, వెంటనే అతన్ని బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి నాగుల రవికుమార్, తాటిపాముల హరికృష్ణ, సందెల సందీప్, జంగం జశ్వంత్, మాలోత్ పూర్ణ పాల్గొన్నారు.

### జెడ్పీ డిప్యూటీ సీఈవోగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్



కొత్తగూడెం, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో భారీగా జరిగిన అధికారుల బదిలీల్లో భాగంగా ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ సీఈవోగా పనిచేస్తున్న చంద్రశేఖర్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ చేశారు. దీంతో ఆయన బుధవారం జెడ్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జెడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావును మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## బూర్గంపాడు తహసీల్దార్‌గా ముజాహిద్



బూర్గంపాడు, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: బూర్గంపాడు మండల నూతన తహసీల్దార్ మహ్మద్ ముజాహిద్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు అక్కడ విధులు నిర్వహించిన తిరుమలచారి బదిలీపై మహబూబాబాద్ జిల్లాకు వెళ్లారు.

## చుంచుపల్లి ఎంపీడీవోగా అశోక్‌కుమార్



చుంచుపల్లి, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల బదిలీలైన ఎంపీడీవోలు ఖమ్మం జిల్లా నుంచి భద్రాద్రి కొత్తగూడెంకు బదిలీపై వచ్చారు. చుంచుపల్లి మండలం ఎంపీడీవోగా అశోక్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది ఎంపీడీవోను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## నూతన డీపీవోను కలిసిన ఎంపీవోలు



చుంచుపల్లి, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: జిల్లా పంచాయతీ ఎన్నికల అధికారి చంద్రమౌళి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి జిల్లా నుంచి వచ్చిన ఆయన తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల పంచాయతీ అధికారుల సంఘం తరపున మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవోలు మన్నె శ్రీనివాసరావు, గుంటి సత్యనారాయణ, ఖాన్, నారాయణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుమార్తె వైద్యానికి చిన్ననాటి మిత్రుడి ఆర్థికసాయం

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: అశ్వాపురం మండలం తురుముల గూడెం తండాకు చెందిన తేజావత్ శంకర్ కుమార్తె హరిణి అనారోగ్యంతో బాధపడుతోంది. శంకర్ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో అతని కుమార్తె వైద్యానికి ఆర్థిక ఇబ్బందులు పడుతూ దాతల సహాయం కోరుతున్నాడు. తన చిన్ననాటి మిత్రుడు, జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఐటీసెల్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న విజయ్‌కుమార్ తన మిత్రుల సహాయంతో రూ.30 వేలు సేకరించి తన మిత్రుడి కుమార్తె వైద్య ఖర్చుల నిమిత్తం అందించారు.

## బీఎస్పీ అధినేత ప్రవీణ్‌కుమార్ అక్రమ అరెస్టు అప్రజాస్వామికం



బూర్గంపాడు, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: బహుజన్ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని, ఆయన అరెస్టును నిరసిస్తూ బూర్గంపాడు మండలంలో సారపాక ప్రధాన రహదారిపై బీఎస్పీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీ రమణ మాట్లాడుతూ... మంగళవారం అర్ధరాత్రి సమయంలో చేవెళ్ల నియోజకవర్గం శంకరపల్లి మండలంలోని జన్వాడ గ్రామంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ గుండాల చర్చిని కూలగొట్టి క్రిస్టియన్ మైనార్టీ దళితులపై దాడి చేశారని గుర్తు చేస్తూ ఆర్ఎస్ఎస్, బీజేపీ గుండాల దాడిలో గాయపడిన బాధితులను పరామర్శించడానికి వెళ్లిన ప్రవీణ్‌కుమార్‌ను పోలీసులు అక్రమంగా నిర్బంధించడం సరికాదని అన్నారు. ఈ నిరసనలో దామోదర్, ఇల్లెందుల శేషు, పాయం సింగరాజు, నారపోగు శ్రీనివాసరావులు పాల్గొన్నారు.




## ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన అశోక్



చంద్రుగొండ, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: చంద్రుగొండ మండల నూతన ఎంపీడీవోగా బి.అశోక్ బాధ్యతలు స్వీకరించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ బదిలీల్లో భాగంగా ఖమ్మం జిల్లా బోనకల్ ఎంపీడీవోగా ఉన్న ఆయనను చంద్రుగొండ మండల ఎంపీడీవోగా నియమించారు. దీంతో ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. చంద్రుగొండలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో రేవతిని మహబూబాబాద్ జిల్లాకు బదిలీ చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను కార్యాలయం సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు, ఉపాధి హామీ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించారు.

### చంద్రుగొండ తహసీల్దార్‌గా గుర్రం జగదీశ్వరరావు




చంద్రుగొండ, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ బదిలీల్లో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న గుర్రం జగదీశ్వర్‌రావును చంద్రుగొండ మండల తహసీల్దార్‌గా నియమించారు. ఈ మేరకు బుధవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన సాదియా సుల్తానాను మహబూబాబాద్ జిల్లాకు బదిలీ చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌ను డీటీ ప్రసన్న, ఆర్ఐ మహ్మద్ అక్బర్‌బాబా, సీనియర్ అసిస్టెంట్ రఘు, జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### జూలూరుపాడు తహసీల్దార్‌గా స్వాతిబిందు



జూలూరుపాడు, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: జూలూరుపాడు తహసీల్దార్‌గా స్వాతిబిందు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో ఇప్పటి వరకు ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన శారద బదిలీపై సిరోలు వెళ్లారు. ఆమె స్థానంలో గార్ల తహసీల్దార్‌గా పనిచేస్తున్న స్వాతిబిందును ఇక్కడికి బదిలీపై నియమించారు.

### ఎంపీడీవోగా కరుణాకర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



జూలూరుపాడు, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: జూలూరుపాడు ఎంపీడీవోగా కరుణాకర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇకనకడ ఎంపీడీవోగా పనిచేసిన వెంకటేశ్వర్‌రావును బదిలీ చేయడంతో ఆయన స్థానంలో కరుణాకర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు.

## బూర్గంపాడు ఎంపీడీవోగా జమలారెడ్డి



బూర్గంపాడు, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయ నూతన అధికారిగా జమలారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో ఎంపీడీవోగా పనిచేస్తున్న ఆయనను బదిలీపై బూరగంపాడు మండలానికి నియమించారు. ఇక్కడ విధులు నిర్వహించిన వివేక్‌రాయ్ మహబూబాబాద్ జిల్లాకు బదిలీ చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జమలారెడ్డిని కార్యాలయం సిబ్బంది సన్మానించారు.

## ప్రభుత్వ కార్యాలయంలో సీఎం, డిప్యూటీ సీఎం ఫోటోలు ఏర్పాటు చేయాలి



*పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*
బీఆర్ఎస్ దుష్ట పాలన అంతమై 2 నెలలు గడిచి కాంగ్రెస్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ఇంత వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలు పెట్టకపోవడం విచారకరమని కాంగ్రెస్ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు ఆరోపించారు. కొంత మంది అధికారులు బీఆర్ఎస్ ఫోబియాలో ఉండటం దురదృష్టకరం అని, అందుకే ఇంకా కార్యాలయాల్లో సీఎం, డిప్యూటీ సీఎం ఫోటోలను ఏర్పాటు చేయలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫోటోలను పాల్వంచ మున్సిపల్ కార్యాలయ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐతా గంగాధర్, కొమర్రాజు విజయ్, బద్ది కిషోర్, భట్టు మురళి, ఆవుల మధు, జోషి, యూత్ నాయకులు హెచ్చు మదు, రాంబాబు, బీఎన్ చారీ, బాబు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో పావని ప్రతిభ

*పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*



రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ బోర్డు పరిధిలో జరిగిన పరీక్షలలో భాగంగా విజయవాడ కాలనీలో రాసిన జేఈఈ మెయిన్స్ సీజన్ పరీక్షలో పాల్వంచ మర్కెట్ ఏరియాలో వ్యాపారం చేస్తున్న శ్రీశక్తి సిల్వర్ జువెలరీ అధినేత గుబ్బ చంద్రశేఖర్, దుర్గ దంపతుల కుమార్తె పావని 98.4 పర్సెంటేజ్‌తో సత్తా చాటింది. ఇంత అత్యధిక మార్కులు సాధజంచిన చిన్నారి పావనిని పాల్వంచ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలువాది ప్రకాష్, జిల్లా ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మీ, చలువాది రాజ్యలక్ష్మీలు అభినందించారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి




*పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*
ఈ నెల 16వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల విశ్వనాథం కోరారు. బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో సీపీఐ, ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర బీజేపీ ప్రభుత్వం గద్దెనెక్కిన నాటి నుంచి కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా బీజేపీ దేశంలో అనుసరిస్తున్న మతతత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజల జీవనాదాయం తగ్గుతూ పేదల సంఖ్య పెరుగుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తిరిగి రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను దగ్గర చేసుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అందరూ బీజేపీకి వ్యతిరేకంగా నినదించాలని, సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నరాటి ప్రసాద్, అడుసుమల్లి సాయిబాబా, పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, యూసుఫ్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పాల్వంచ తహసీల్దార్‌గా వివేక్

*పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండల తహసీల్దార్‌గా వివేక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన అధికారుల బదిలీల్లో భాగంగా పాల్వంచ తహసీల్దార్‌గా పనిచేస్తున్న నాగరాజును బదిలీ చేయడంతో ఆయన స్థానంలో వివేక్ నూతనంగా బాధ్యతలు చేపట్టారు.

## ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

- ఆంధ్రా నుంచి తెలంగాణకు అనధికారికంగా ఇసుక తరలింపు
- 15 లారీలను పట్టుకున్న మైనింగ్ అధికారులు



*బూర్గంపాడు, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*
ఆంధ్రా నుంచి తెలంగాణ మీదుగా అక్రమ ఇసుక రవాణా తరలిస్తున్న 15 లారీలను మైనింగ్ అధికారులు పట్టుకున్నారు. ఆంధ్ర నుంచి భద్రాచలం మీదుగా తరలిస్తున్న ఇసుక లారీలను, అదే విధంగా ఆంధ్రాలోని ఇబ్రహీం పట్నం నుంచి బూర్గంపాడు మీదుగా తరలిస్తున్న ఇసుక లారీలను మైనింగ్ అధికారులు పట్టుకన్నారు. మైనింగ్ అధికారులునిర్వహించిన దాడుల్లో 15 లారీలు ఆంధ్ర నుంచి అక్రమంగా తెలంగాణకు ఇసుక రవాణా చేస్తున్నట్లు వారు గుర్తించారు. ఈ అక్రమ ఇసుక రవాణా సాగిస్తున్న లారీలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో కొన్ని, ఈ దాడులు నిర్వహిస్తున్న సమయంలో పలువురు లారీ డ్రైవర్లు సైతం పరారీ కావడంతో పలు లారీలను రోడ్డు పక్కనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వీటి పూర్తి వివరాలతో మైనింగ్ అధికారులు స్థానిక పోలీసుల సహాయంతో వారిపై కేసులు నమోదు చేశారు. కాగా ఈ విషయంపై పూర్తి సమాచారం కోసం మైనింగ్ శాఖ అధికారులకు ఫోన్ చేయగా వారు ఫోన్ అందుబాటులోకి రాలేదు. అయితే ఈ అక్రమ ఇసుక రవాణా పూర్తిస్థాయిలో అధికారుల సహకారంతోనే ఆంధ్ర నుంచి తెలంగాణకు తరలిస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

## ఏసిపిని కలిసిన జర్నలిస్టులు



*సత్తుపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:*
కల్లూరు ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన అణిశెట్టి రఘుని బుధవారం సత్తుపల్లిలోని ఆయన కార్యాలయంలో మర్యాధ పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందసేసి శుభాకాంక్షలు తెలియజేశారు. 15 ఏళ్ల క్రితం సత్తుపల్లి ఎస్ఐగా విధులు నిర్వహించి ఇతర ప్రాంతాలకు వెళ్లి మరలా బధిలీపై ఏసిపిగా వచ్చిన అణిశెట్టి రఘును ఇండియన్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నాయకులు ఎస్కె. ఖాదర్‌బాబా, జిల్లా నాయకులు బివి. రామారావు, తడికమళ్ల దేవ, చక్రపు త్రిమూర్తులు, నిమ్మగడ్డ శ్రీకాంత్‌లు కలిశారు. గతంలో ఇక్కడ పనిచేసినటువంటి జ్ఞాపకాలను కొద్దిసేపుతో ఆయనతో ముచ్చటించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులను సహకరించమని జర్నలిస్టులను ఏసిపి రఘు విజ్ఞప్తి చేశారు. ఆయనను కలిసిన జర్నలిస్టులలో షేక్. మున్నీర్, రామకృష్ణ, శతబోగి రాము, కె. సతీష్, కందుల గురవయ్య, తల్లాడ రాంబాబు, కొత్తపల్లి సుధాకర్, జక్కుల అరుణ్, ప్రశాంత్, కృష్ణ, ఎస్కె. ఫజిల్ పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా పగ్గాలు చేపట్టిన ఏడునూతుల

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*
జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా ఏడునూతుల నిషీదర్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. మాజీ ఎమ్మెల్యే, క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు చేతుల మీదుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో నాకు బాధ్యత అప్పగించిన కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కతజ్ఞతలు అన్నారు. పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తలా.. అందరిని కలుపుకొని పోతూ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానన్నారు.




## ఢిల్లీలో రైతులపై మోడీ ప్రభుత్వదాడిని ఖండిస్తూ



*పాల్వంచ, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*
రైతులకు నష్టం చేసే మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని, మకాం వేసిన కేంద్ర బలగాలను వెనక్కి పంపాలని కోరుతూ ఛలో ఢిల్లీలో చేపట్టిన రైతులపై ఢిల్లీలో మోడీ ప్రభుత్వం చేసిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఇఫ్టూ నాయకులు తెలిపారు. పాల్వంచలోని నటరాజ్ సెంటర్‌లో, ఇందిరా నగర్ సెంటర్‌లో నల్లజెండాలతో నిరసన తెలిపారు. పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఛలో ఢిల్లీ చేపట్టిన రైతులను దేశ రాజధానికి పోనీయకుండా రైతులప నీటి ఫిరంగులు బస్వ వాయువు గోళాలు భారిగేట్లు రోడ్డుకు అడ్డంగా పిల్లర్లు వేసి వారిపై దాడి చేశారని, వందలాది మంది రైతులు వాటిని చేదించి సోదించి ఢిల్లీకి చేరుకున్నారన్నారు. మోడీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు చరమగీతం పాడాల్సిన రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల మల్లయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, రాజు, రాము, భావ్‌సింగ్, రంగమ్మ పాల్గొన్నారు.

## ఆధార్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపజేయాలి



*పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*
ఆధార్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరింపజేయాలని డీసీఎంఎస్ చైర్మన్,జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని యానంబైలు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ సీఎస్‌సీని బుధవారం కొత్వాల ప్రారంభించారు. ఎక్కువగా మారుమూల గిరిజన ప్రాంతాలున్నాయని, అక్కడి వారంతా సుమారు 20 కిలోమీటర్లు వరకువ్యయ ప్రయాసలకు ఓర్చి పాల్వంచ పట్టణానికి రావాల్సి వస్తుందన్నారు. సెంటర్ యానంబైలులో పెట్టడం వల్ల అందరికీ సౌకర్యంగా ఉంటుందన్నారు. యర్రంశెట్టి ముత్తయ్య, శ్రీనివాసరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, బుడగం రాంమోహన్‌రావులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం





*పాల్వంచ, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*
పాల్వంచలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతీ సంవత్సరం అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ పాల్గొని చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, పీపీటీ ఇంచార్జి శిరీష పాల్గొన్నారు

## ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్

కొత్తగూడెం, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త: ఎన్నికల ప్రక్రియలో ఈవీఎం మొదటిదశ పరిశీలన అత్యంత ప్రధానమని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ మొదటిదశ పరిశీలన, ఈవీఎం గోదామును పరిశీలించారు. మన జిల్లాకు ఎన్నికల సంఘం కేటాయించిన 1588 బ్యాలెట్ యూనిట్లు, 1424 కంట్రోల్ యూనిట్లు, 1683 వీవీ ప్యాట్లు మొదటి దశ పరిశీలన చేపట్టినట్లు చెప్పారు. గురువారం వరకు పరిశీలన ప్రక్రియ మొత్తం పూర్తి అవుతుందన్నారు. సీసీ టీవీ పర్యవేక్షణలో మొదటిదశ ప్రక్రియ జరుగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్అండ్‌బీ ఈఈ వెంకటేశ్వరరావు, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య పాల్గొన్నారు.

## ఏడుగురు ఎస్సైల బదిలీలు

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త: జిల్లాలో పనిచేస్తున్న ఏడుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ బుధవారం రాత్రి బదిలీ చేస్తూ జిల్లా పోలీస్‌శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సుజాతనగర్ ఎస్సైనసగా ఉన్న సోమేశ్వర్‌ను కొమరారం పీఎస్‌కు బదిలీ చేశారు. కొత్తగూడెం టూటౌన్ ఎస్సై షేక్ జుబేదాను సుజాతనగర్‌కు బదిలీపై నియమించారు. ఖమ్మం వీఆర్ ఎస్సై రాజేందర్‌ను కరకగూడెం ఎస్‌హెచ్‌వోకు బదిలీ చేశారు. అదే విధంగా ఖమ్మం వీఆర్‌లో ఉన్న ఎస్సై రాజేష్‌ను కొత్తగూడెం టూటౌన్ ఎస్సై–1గా నియమించారు. భద్రాచలం టౌన్ పీఎస్‌లో ఎస్సైగా ఉన్న మధుప్రసాద్‌ను భద్రాచలం ట్రాఫిక్‌కు, మణుగూరు ఎస్సై రమణారెడ్డిని లక్ష్మీదేవిపల్లికి బదిలీ చేశారు.

# చాతకొండ బెటాలియన్‌లో పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు

### - పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు





కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త: స్థానిక చాతకొండ ఆరవ బెటాలియన్‌లో నూతనంగా నిర్మితమైన 5కేఎం ట్రాక్, చిల్డ్రన్ పార్కు, 3 బరాక్‌లను టీఎస్ఎస్‌పీ బెటాలియన్స్ అడిషనల్ డీజీపీ స్వాతి లక్రా వర్చువల్‌గా ప్రారంభించారు. కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు చేతుల మీదుగా బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి, అదనపు కమాండెంట్ అంజయ్యల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ బెటాలియన్‌సిబ్బంది నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు బెటాలియన్ అధికారులతో పాటు అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన 5 కిలోమీటర్ల ట్రాక్, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్కును, అక్కడ అధికారులు, సిబ్బంది కోసం నిర్మించిన వసతి గదులను పరిశీలించారు. అనంతరం మొక్కలు నాటారు. ప్రజలకు సేవ చేయడంలో పోలీసులు నిరంతరం విధుల్లో ఉంటారని అన్నారు. వారి సంక్షేమం, ఆరోగ్యం కోసం ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు హాజరుకావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. జిల్లా పోలీస్‌శాఖ తరపు నుంచి బెటాలియన్‌కు ఎలాంటి అవసరాలు ఉన్న మావంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ ఏవో వెంకటేశ్వర్లు, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, బెటాలియన్ కార్యాలయ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు దూరంగా ఉండండి

### - సింగరేణి సీఎండీ బలరాం విజ్ఞప్తి



కొత్తగూడెం, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త: కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈ నెల 16వ తేదీన దేశ వ్యాప్త ఒకరోజు సార్వత్రిక సమ్మెకు పిలుపునిస్తూ ఆ సమ్మెలో సింగరేణి కార్మికులు కూడా పాల్గొనాలని పిలుపు నిచ్చాయని, కానీ ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికంగా సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావని, యాజమాన్యం తీర్చగలిగినవి కూడా కాదని సీఎండీ బలరాం నాయక్ అన్నారు. మన సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని, అటువంటి సమయంలో మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనాల్సిన అవసరం ఉందా అని ఒకసారి ఆలోచించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వివిధ కారణాల వల్ల ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపులలో కొంత వెనుకబడి ఉన్నామని, ఈ సమయంలో లక్ష్య సాధనకు ప్రతిరోజూ సాధించే బొగ్గు ఉత్పత్తి చాలా ముఖ్యమని అన్నారు. మనం ఒక్కరోజు సమ్మె చేస్తే నష్టపోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.85 కోట్లు ఉంటుందని, కార్మికులు సుమారు రూ.18 కోట్ల వేతనాలు కోల్పోతారని తెలిపారు.

## నిబంధనలు పాటించి గిరిజన బీఈడీ కళాశాలకు మహిళా ప్రిన్సిపాల్‌ను నియమించాలి

భద్రాచలం, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త:



కాకతీయ యూనివర్సిటీ, ఎన్‌సీటీఈ నియమ నిబంధనలు పాటించి భద్రాచలం గిరిజన బీఈడీ కాలేజీకి మహిళా ప్రిన్సిపాల్‌ను నియమించాలని జీపీస్సీ డిమాండ్ చేశారు. భద్రాచలంలో బుధవారం నాడు ఐటీడీఏ ప్రాంగణంలో విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ ఇర్పా ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఒకే ఒక్క భద్రాచలం గిరిజన బీఈడీ కళాశాలగా భద్రాచలం ఏజెన్సీలో ఎంతో ప్రాచుర్యం పొందిందని, కాకతీయ యూనివర్సిటీ ఎన్‌సీటీఈ నిబంధనలు తప్పక పాటించాలని, ఎంఈడీ లేని వారిని ప్రిన్సిపాల్‌గా చేయడం అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆరోపించారు. కనీస అర్హతలను పరిశీలించకుండా గుడ్డిగా ప్రిన్సిపాల్ నియామకం చేశారని, వెంటనే మహిళా ప్రిన్సిపాల్‌ను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తవరపు జానకీరాం, చింత జనార్థన్, మడకం చిట్టిబాబు, రాజశేఖర్, ఇర్పా రాంబాబు పాల్గొన్నారు.



## జెడ్పీ చైర్మన్‌ను కలిసిన ఎంపీడీవోలు

కొత్తగూడెం, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో భారీగా జరిగిన అధికారుల బదిలీల్లో భాగంగా ఇతర జిల్లాల నుంచి జిల్లాకు బదిలీపై వచ్చిన ఎంపీడీవోలు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీడీవోలు జెడ్పీచైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు చలపతిరావు, కరుణాకర్‌రెడ్డి, రామ కృష్ణ, రవీందర్, జమలారెడ్డి, అశోక్, ధన్‌సింగ్, విజయ భాస్కర్‌రెడ్డి, వాసిరెడ్డి అశోక్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రేరేపిత ఒక్కరోజు టోకెన్ సమ్మెను వ్యతిరేకించండి



కొత్తగూడెం, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త: ఈ నెల 16వ తేదీన జరపతలపెట్టిన దేశవ్యాప్త టోకెన్ సమ్మె రాజకీయ ప్రేరేపితమేనని, దీన్ని అందరూ వ్యతిరేకించాలని బీఎంఎస్ ఏబీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మాధవ్‌నాయక్, బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్‌లు అన్నారు. కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈ సమ్మె నిర్వహిస్తున్నాయని, సింగరేణి కార్మికులు కూడా ఇందులో పాల్గొనాలని పిలుపునిచ్చాయని, కానీ సింగరేణి కార్మికులకు సంబంధించిన సమస్యలు ఏమీ లేవని, వారి హక్కులను కాపాడే విధంగా ఏమీ లేవని, అందరూ ఆలోచించుకోవాలన్నారు. వారి ఉనికి కోసం, ఉనికిని కాపాడుకోవడానికి కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకతతో రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికి చేస్తున్న సమ్మెగా బీఎంఎస్ భావిస్తుందని, కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ సమావేశంలోసంగం చందర్, మోహన్‌రావు, మూర్తి, రాజమౌళి, ఉమామహేశ్వరరావులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కొత్తగూడెం డీఎస్పీ



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త: మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారిని కొత్తగూడెం నూతన డీఎస్పీ లింగబోయిన ఆదినారాయణ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు ఇచ్చారు. ఆలయ ఈవో రజినీకుమారి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మహిపతి రామలింగం, సభ్యులు చింతా నాగరాజు, మాలోత్ సువాలి, బేతంశెట్టి విజయ్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, కాటరావు లక్ష్మీనారాయణ, వెంగళరావులు పాల్గొన్నారు. అమ్మవారి శేషవస్త్రప్రసాదం అందించారు.

## సరస్వతి శిశు మందిర్‌లో సామూహిక అక్షరాభ్యాసం



భద్రాచలం, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త: స్థానిక సరస్వతి శిశుమందిర్‌లో వసంత పంచమి సరస్వతి మాత పుట్టినరోజుసందర్భంగా పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి మాత దేవాలయంలో విశేష జనాదారణతో అక్షరాభ్యాసం జరిగింది. చదువుల తల్లి సరస్వతి మాతను ప్రత్యేకంగా కడెం నుంచి తెప్పించిన పుష్పాలతో అలంకరించారు. తర్వాత అమ్మవారికి పసుపు, కుంకుమ, గంధం, పంచామృతాలతో అభిషేకం జరిగింది. అనంతరం జరిగిన సరస్వతి హోమం, అక్షరాభ్యాసం కార్యక్రమంలో 65 మంది చిన్నారులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 500 పైగా భక్తులు హాజరై అన్న ప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు మరిగంటి సాయిగోపాల్ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్, గట్టు వెంకటాచారి, జగన్నాథాచార్యులు, తిప్పన సిద్దులు తదితరులు పాల్గొన్నారు.




# 16న ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ప్రయోగ పరీక్ష

## ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్షలు డీఐఈఓ కె రవిబాబు

ఖమ్మం విద్యావిభాగం,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ః

ఇంటర్మీడియట్ స్థాయిలోని విద్యార్థులలో ఆంగ్ల భాష నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ ఏడాది నుండి ఆంగ్లంలో ప్రయోగ పరీక్ష నిర్వహించనుంది. ఈ సందర్భంగా ప్రథమ సంవత్సర విద్యార్థులందరూ తప్పకుండా పరీక్షకు హాజరు కావాలని, ఈ పరీక్ష ఈ నెల 16న ఆయా కళాశాలలో నిర్వహిస్తారు. ఈ పరీక్షకు జనరల్ విభాగం విద్యార్థులకు 20 వ ా ర ్క ు ల ు కేటాయించారని, ఒకేషనల్ విభాగం విద్యార్థులకు 10 వ ా ర ్క ు ల ు కేటాయించగా, 4దశలలో నిర్వహించే ఈ పరాక్షలో 7మార్కులు వస్తేనే ఉ త్తీ ర్ణ ు ల వు తా రు . ఇప్పటివరకు జరిగిన 3దశలలో ప్రయోగాలకు



హాజరు కానీ వారికీ 4వ దశలో అవకాశం కల్పించారని డీఐఈవో కె రవిబాబు బుధవారం తెలిపారు. ఈ పరీక్షకు ఖమ్మం జిల్లాలోని 131 కళాశాలల నుండి జనరల్ విభాగంలో 16006మంది ఒకేషనల్ విభాగం నుండి 2462మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ నెల 17న తారీఖున నైతికత, మానవ విలువల పరీక్ష అంతకుముందు వ్రాయునటువంటి పూర్వ విద్యార్థులకు ఆయా కళాశాలలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహిస్తారు. ఈ నెల 19వ తేదీన నిర్వహించే పర్యావరణ విద్యా పరీక్ష మాత్రం ప్రథమ సంవత్సరం విద్యార్థులందరూ వ్రాయాల్సి ఉంటుంది. ఇంటర్మీడియట్ స్థాయి నుండే అంగ్లంపై విద్యార్థులు పట్టు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు డీఐఈవో తెలిపారు.

## శ్రీ రామకృష్ణ విద్యాలయంలో వసంత పంచమి వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ః



ఖమ్మంలోని శ్రీ రామ కృష్ణ విద్యా లయంలో వసంత పంఛమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా 89మంది బాల బాలికలకు ని మూహిక అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం 5గురు జంటలతో సరస్వతీ హోమం చేశారు. ఈ సందర్భంగా వసంత పంఛమి శుభదినాన దేవకి వాసుదేవరావు ఆద్వర్యంలో ఎన్ఆర్ఐఎ వారు పుస్తక మిత్ర కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన పుస్తకాలతో పాఠశాలలో గ్రంథాల యం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాంత సైక్షనిక్ ప్రముఖ నల్లా సుచక్రవర్దుల కృష్ణమాచార్యులు, ప్రాంత శిశు వాటిక ప్రముఖ కోవెల శ్రీనివాసరావు, ఖమ్మం విభాగ కార్యదర్శి వేముల సుబ్బారావు, వినోభాభాయి పటేల్, పాఠశాల కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు, ప్రబంధకారిణి సభ్యులు సురేఖ, పాఠశాల ప్రదానాచార్యులు సంతోషగౌతమ్, అచార్యులు తదితరులుపాల్గొన్నారు.



## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఆర్డీవో సన్యాసయ్య

ఖమ్మం,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ః

నూతన కలెక్టరేట్ సముదాయంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌ని కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఆర్ సన్యాసయ్య త్వరలో జరగనున్న లోక్‌సభ, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ బదిలీలు చేపట్టింది. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు బదిలీలు అయ్యారు. బదిలీపై విచ్చేసిన సన్యాసయ్య జిల్లా కలెక్టర్‌ను కలిసి బాధ్యతలు చేపట్టారు.

## కలెక్టర్‌ను కలిసి బాధ్యతలు చేపట్టిన జిల్లా సంక్షేమ శాఖాధికారి రాంగోపాల్‌రెడ్డి



ఖమ్మం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ః

నూతన కలెక్టరేట్ సముదాయంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌ని కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా సంక్షేమ శాఖాధికారి రాంగోపాల్‌రెడ్డి బదిలీలలో భా గంగా ఖమ్మం జిల్లాకు విచ్చేసిన రామ్ గోపాల్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగాకలిసి బాధ్యతలు చేపట్టారు.

## రఘునాథపాలెం ఎంపిడివోగా అశోక్‌కుమార్

రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:



రఘునాథపాలెం యంపిడివో గా వి. అశోక్‌కుమార్ నియమితులయ్యారు. సాధారణ ఎన్నికల బదిలీల్లో భాగంగా బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు యంపిడివో గా విధులు నిర్వహించిన రాఘవరపు రామకృష్ణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలానికి బదిలి చేశారు.

## గిరిజన గ్రామాల్లో, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులను సక్రమంగా వినియోగించాలి



### - నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తి చేయాలి: ఐటీడీఏ పీవో

భద్రాచలం, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:

ప్రధానమంత్రి ఆది ఆదర్శ గ్రామ యోజన పథకం కింద, ఐటీడీఏ నిధుల ద్వారా చేపట్టే అంగన్‌వాడీ సెంటర్లు, జీపీఎస్ స్కూల్స్, గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడానికి విడుదలైన నిధులను సంబంధిత డీఈలు సక్రమంగా వినియోగించి అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేయాలని ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డీఈలు, ఏఈలు అంగన్‌వాడీ సీడీపీవోలు, ఏటీడీవోలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి ఆది ఆదర్శ గ్రామ యోజన పథకం కింద కేటాయించిన నిధులతో గిరిజన గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్లను అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి సర్వ సుందరంగా ముస్తాబు చేయాలని, ముఖ్యంగా ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో బాత్‌రూమ్‌లు, ఫ్యాన్లు, టాయిలెట్, కరెంట్, టీవీలను అమర్చాలని, దానికి సంబంధించిన బిల్లులను సంబంధిత అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో ధృవీకరించిన తర్వాతనే తనకు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవీడ్‌రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, సురేష్‌బాబు, తానాజీ, ఏపీవో పవర్ మునీర్‌పాషా, ఏటీడీవోలు చంద్రమోహన్, నరసింహారావు, సీడీపీవోలు చైతన్య, నిర్మలజ్యోతి, నాగశ్రీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ అభ్యర్థిగా వద్దిరాజు ఖరారు

### - రెండవసారి విధేయతకు పట్టం

### - నేడు నామినేషన్ దాఖలు

ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 14 :



రాజ్యసభ అ భ్యర్థిగా వద్దిరాజు రవిచంద్రను ఖరారు చేస్తూ భారాస పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చం ద్రశేఖర్‌రావు నిర్ణయం తీసుకు న్నారు. ఈ మేరకు బుధవారం హైద రాబాదులో పార్టీ ముఖ్యులతో పెద్దల తో పలు దపాలుగా చర్చించిన అనం తరం రవిచంద్ర వైపు మొగ్గు చూపా రు. అందరు ఊహించిన విధంగా సామాజిక వర్గానికి చెందిన వద్ది రాజును పెద్దలసభకు రెండవసారి ఎంపిక చేయడం విధేయతకు పట్టం కడుతూ ప్రకటించారు. బిసిలకు సముచిత స్థానం కల్పించాలనే లక్ష్యంతో కేసిఆర్ గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి రవిచంద్రను ఎంపిక చేయడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా బిసి వర్గాలు వద్దిరాజు యువసేన ప్రముఖులు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా వుండగా పార్టీ అధినేత ఆదేశాల మేరకు గురువారం రాజ్యసభ అభ్యర్థిగా రవిచంద్ర నామినేషన్ దాఖలు చేయడానికి అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశారు.

## జూనియర్ లెక్చరర్లు, పీజీటీలు, లైబ్రరియన్లు, పీడీలకు నేడు సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు : కలెక్టర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:

బీసీ, ఎస్సీ, గిరిజన సంక్షేమ, మైనార్టీ శాఖల్లో జూనియర్ లెక్చరర్లు, పీజీటీలు, లైబ్రరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లుగా ఎంపికైన 61 మంది అభ్యర్థులకు 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేయనున్నందున హైదరాబాద్ తీసుకెళ్లేందుకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఎంపికైన జూనియర్ లెక్చరర్లు, పీజీటీలు, లైబ్రరియన్లు, పీడీలను హైదరాబాద్ తీసుకెళ్లే అంశంపై అధికారులతో సమీక్షించారు. బీసీ సంక్షేమశాఖలో 34 మంది, ఎస్సీ సంక్షేమశాఖలో 11 మంది, గిరిజన సంక్షేమశాఖలో 12 మంది, మైనార్టీ సంక్షేమ శాఖలో నలుగురికి గురువారం నియామక పత్రాలు అందజేయనున్నట్లు చెప్పారు. మొత్తం 61 మందిని హైదరాబాద్‌కు తీసుకెళ్లేందుకు కొత్తగూడెం నుంచి రెండు ఉచిత బస్సులు ఏర్పాటు చేయనున్నామన్నారు. ప్రతీ బస్సుకు ఇద్దరు లైజన్ అధికారులను నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రవీంద్రనాథ్, బీసీ సంక్షేమాధికారి ఇందిర, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, బీసీ గురుకుల జిల్లా కన్వీనర్ బ్యూలా రాణి, ఎస్సీ రీజినల్ కో ఆర్డినేటర్ ప్రత్యూష, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూయ తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కేపీయూజీ మైన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు కృష్ణంరాజు అన్నారు. ఆయన మంగళవారం కేపీయూజీ మైన్ సందర్శించి అక్కడ పని చేస్తున్న కార్మికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుని వెంటనే మైన్ ప్రాజెక్టు ఆఫీసర్ పి.వీరభద్రరావు, మైన్ మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, సేఫ్టీ ఆఫీసర్ ఆర్.మధుబాబులను కలిసి సమస్యలపై చర్చించారు. అనంతరం పిట్ సేఫ్టీ కమిటీ, మైన్ కమిటీల వివరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు రామారావు, టి.రామకృష్ణ, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్లు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణకుమారి కుటుంబాన్ని పరామర్శించిన పోతినేని సుదర్శన్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*



మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీపీఎం నాయకురాలు, ఎంపీటీసీ కుంజా కృష్ణకుమారి కుటుంబాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, నెల్లూరి నాగేశ్వరరావు, కొడిశాల రాములు, సత్రపల్లి సాంబశివరావు, పాపయ్య, రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాభ్యాస మహోత్సవం

**-శ్రీసరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*



మణుగూరు మండలం అశోక్‌నగర్ గ్రామంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయం ప్రాంగణంలో శ్రీవిఘ్నేశ్వర స్వామి మండపంలో శ్రీసరస్వతీ అమ్మవారి జన్మదినం సందర్భంగా బుధవారం ఉచిత సామూహిక అక్షరాభ్యాస మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మణుగూరు పట్టణ పురోహితులు విశ్వావఝ్జల శేషగిరిశర్మ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంతోపాటు సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పినపాక నియోజకవర్గంలోని సుమారు 45 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, తహసీల్దార్ రాఘవరెడ్డి కార్యక్రమంలో పాల్గొని సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. తొలుత అఖండ దీపారాధనతో జ్యోతిప్రజ్వలన చేసి ఉచిత సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం కార్యక్రమం నిర్వహించి చిన్నారులకు ఉచితంగా పలకా బలపం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

## నిరుపేదలకు దుస్తుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 ఎలక్ట్రీషన్‌గా పని చేస్తున్న డి.వెంకటేశ్వర్లు బుధవారం అతడి నానమ్మ దాసరి బాలమ్మ జ్ఞాపకార్థం నిరుపేదలకు దుస్తులు, భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో భరోసా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండీ అమీనుద్దీన్, జహీర్‌ఖాన్, జైకర్, వినయ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## లెప్రసీపై సదస్సు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపాలిటీలోని బావనకుంట గ్రామంలో లెప్రసీపై అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత వైద్య సిబ్బంది, గ్రామస్తులు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయ్, లింగ్యానాయక్, రాంప్రసాద్, రమాదేవి, లక్ష్మీ, రవి, తారా తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు డీఎస్పీ బదిలీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*



మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మణుగూరు డీఎస్పీగా వి.రవీందర్‌రెడ్డిని నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం డీజీపీ రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో డీఎస్పీల బదిలీల్లో భాగంగా మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు బదిలీ అయ్యారు.

## మణుగూరు సీఐ బదిలీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*



మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సీసీఎస్-1 భద్రాద్రికొత్తగూడెంలో పని చేసిన సతీష్‌కుమార్‌ను మణుగూరు సీఐగా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం మల్టీజోన్-2 ఐజీ తరుణ్‌జోషి ఉత్తర్వులు జారీ చేశారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో సీఐల బదిలీల్లో భాగంగా మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ బదిలీ అయ్యారు.

## స్నేహితుడి కుమార్తె వైద్యానికి ఆర్థిక సహాయం

*అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*
అశ్వాపురం మండలం తురుములగూడెం తండాకు చెందిన తేజావత్ శంకర్ కుమార్తె హరిణీ అనారోగ్యంతో బాధపడుతుండటంతో అతని చిన్ననాటి స్నేహితుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆఫీసులో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ్ మిత్రుల సహాయంతో రూ.27,500 ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అతడి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**-మణుగూరు పట్టణ సీపీఐ కార్యదర్శి దుర్గాల సుధాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*
ఈ నెల 16న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల జేఏసీ తలపెట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని మణుగూరు పట్టణ సీపీఐ కార్యదర్శి దుర్గాల సుధాకర్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 16న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మణుగూరు డివిజన్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు బంద్‌లో పాల్గొనాలని ఆయన కోరారు.

## బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్, ఎంపిడిఓ

*పినపాక, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా మండంలోని పలువురు అధికారులు బదిలీ అయ్యారు. వారి స్థానంలో నూతనంగా వచ్చిన అధికారులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన వీరభద్ర ప్రసాద్ ములుగు జిల్లాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో తోట సూర్యనారాయణ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా మండల పంచాయతీ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించిన డి.చంద్రశేఖర్ బదిలీ కాగా, ఆయన స్థానంలో రాఘవరావు రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులకు పలు శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

## వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

**ఎఫ్ఆర్ఓ తేజస్విని**

*పినపాక, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*
వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇ.బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారిణి తేజస్వి హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో, పంట పొలాల్లో విద్యుత్ తీగలుఅమర్చి అడవి జంతువులను వేటాడితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తేజస్వి తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామాల్లో అటవీ శాఖ అధికారులతో కలిసి అవగాహన సమావేశం నిర్వహించారు. విద్యుత్ తీగలతో వన్య ప్రాణులను వేటాడిన వారికి పడే శిక్షలను వివరించారు. వన్య ప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం మూగ జీవాలను వేటాడం తీవ్ర నేరమని, అలాంటి వ్యక్తులకు జైలుశిక్ష, జరిమాన ఉంటుందని హెచ్చరించారు. జంతువులను వేటాడే ఆయుధాలు ఉంటే అధికారులకు అందజేయాలని సూచించారు. ఎవరైనా వ్యక్తులు ఇలాంటి ఘటనకు పాల్పడితే వారి సమాచారం అధికారులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఓ అరుణ, అటవీ శాఖ ఎఫ్‌బిఒలు వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, ఆదిత్య, ఉపేంద్ర, నాగేంద్రబాబు, ఎఫ్ఎస్ఓ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బంద్‌ను జయప్రదం చేయండి : ఎంపిపి ముక్తి

## ట్రాక్టర్లతో భారీ ర్యాలీ

*గుండాల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*

కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం కార్పోరేట్, మతతత్వ విధానాలను అవలంభిస్తున్నందున ఈ విధానాలను వ్యతిరేకిస్తూ మండల పరిధిలోని ముత్తాపురం, తూరుబాక, మోద్దుగలగూడెం, నడింగూడెం గ్రామాల్లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ట్రాక్టర్లచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా నాయకులు, ఎంపిపి ముక్తి సత్యం మాట్లాడుతూ ఈ నెల 16న ఇచ్చిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పల్లె, గ్రామం, పట్టణం అని తేడా లేకుండా పార్టీలకు అతీతంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం ప్రభుత్వం, కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విదానాలను





అవలంభిస్తున్నదని, మతతత్వాన్ని ప్రేరేపిస్తుందని ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని సైతం కార్పోరేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళే విధంగా చట్టాలు రూపొందించి అవి అమలుదిశగా కేంద్ర పభుత్వం ముందుకువెళ్ళే ప్రమాదం ఉందని ప్రతీ ఒక్కరూ ముక్త కంఠంతో వ్యతిరేకించాలని ఎన్ని నిర్భంధాలు ఎదురైనా వెనుకడుగు వేసే ప్రసక్తేలేదన్నారు. కార్మికుల కనీస చట్టాలు అమలుకాక అనేక ఇబ్బందులకు గరౌతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. భారత్ బంద్‌లో చిన్నా పెద్దా తేడాలేకుండా గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూనెం నర్సన్న, మోకాళ్ళ సూర్యనారాయణ, రమేశ్, పోతయ్య, శ్రీను, ముక్తి ముత్తయ్య, నవీన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంపై జెండా ఆవిష్కరించిన గండ్ర జ్యోతి

### -సంకల్పించి చేసిన యాత్ర

### ఎన్నో జన్మల పుణ్యం : గండ్ర జ్యోతి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

భూపాలపల్లి మంజూరునగర్‌లో లోక కళ్యాణార్థం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, గండ్ర జ్యోతి దంపతులు నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణాంతరం, స్వామి వారి ప్రతిష్టాపన అనంతరం వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌ఫర్సన్ గండ్ర జ్యోతి భూపాలపల్లి నుండి తిరుమల తిరుపతి వాసుడు శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధికి వస్తానని సంకల్పించుకుని జనవరి 20న భూపాలపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నుండి బయలు దేరిన గండ్ర జ్యోతి వెంకన్న స్వామి కొండకు చేరుకొని కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని అక్కడి నుండి తనతో తీసుకెళ్లిన జెండాను స్వామి వారి పాదాల వద్ద ఉంచిన జెండాను తీసుకు వచ్చి భూపాలపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంపై ఆవిష్కరించారు. ఈసందర్భంగా గండ్ర దంపతులు మాట్లాడుతూ..లోక కళ్యాణార్థం నిర్మించి, స్వామి ప్రతిష్టన చేసుకున్న భూపాలపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధికి జనవరి 20న సంకల్పించుకున్న



భూపాలపల్లి నుండి తిరుపతి పాదయాత్రను దాదాపు 25రోజుల్లో దాదాపు 680 కిలోమీటర్లు నడుచుకుంటూ మంగళవారం శ్రీవారి సన్నిధికి చేరుకొని మొక్కు తీర్చుకున్నట్లు ప్రకటించారు. పాదయాత్ర చేస్తూ తిరుపతి ప్రయాణం కొనసాగించిన తరుణంలో తోడుగా శంకర్, ప్రేమ్, తిరుపతి, రమేష్, అరవింద్, కార్తీక్‌లను ఆదేవుడే పంపించాడన్నారు. వారెవరిని పిలువలేదు వారే పాదయాత్రలో భాగమై నావెంట ఉండి నడిపించడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. వారితో పాటు భూపాలపల్లి నియోజకవర్గం నుండి రాంశెట్టి లత, గాయపు శ్రీమాల, తిరుపతమ్మ, స్వప్న, పద్మ, సుజాతలు పాదయాత్రలో భాగం కావడం ఆవెంకన్న స్వామి దయ అని తెలిపారు. 25రోజుల పాదయాత్రలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు, ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర గురించి తెలుసుకుని స్వాగతం తెలుపడంతో పాటు మధ్యాహ్నం, సాయంత్రం బస చేయడం కొరకు మాత్రమే ఆశ్రయం ఇవ్వడంతో పాటు అన్నివిధాల సహకరించిన ప్రతి ఒక్కరికి, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పాదయాత్ర విజయాన్ని ఆకాంక్షించి మమ్మల్ని సాగనంపి తిరిగి తిరుపతి నుండి భూపాలపల్లి చేరే వారికి మాకు నిరంతరం మంచి చెడ్డ విషయాలపై వాకబు చేస్తూ మాకు మనోధైర్యంను ఇచ్చిన భూపాలపల్లి నియోజకవర్గ ప్రజానీకం, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. పాదయాత్రలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోన్న అనుభూతులను పొందినట్లు తెలిపారు.

# మానసిక వికలాంగురాలిని రేప్ చేసిన వ్యక్తి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

*రేగొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

మండలంలోని రేపాక గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలిని అదే గ్రామానికి చెందిన పోరాండ్ల రాము అనే బైక్ మెకానిక్ తన ఇంటికి పిలుచుకొని అత్యచారం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈమేరకు నిందితున్ని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపించినట్లు చిట్యాల సిఐ వేణు చందర్, ఎస్సై ఎన్.రవికుమార్‌లు తెలిపారు. వారు మాట్లాడుతూ..మానసిక వికలాంగురాలిని అత్యచారం చేస్తుండగా గట్టిగా కేకలు వేయడంతో వికలాంగురాలు తల్లిదండ్రులు వచ్చి చూసినట్లు, వెంటనే సంఘటన స్థలం నుండి పోరాండ్ల రాము పారిపోయినట్లు తెలిపారు. దీంతో సదరు తల్లి రేగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై ఎన్.రవి కుమార్ కేసు నమోదు చేసి చిట్యాల సిఐ వేణుచందర్‌కి తెలిపినట్లు పేర్కొన్నారు. ఈవిషయాన్ని చిట్యాల సిఐ సీరియస్‌గా తీసుకొని నేరస్థుని కోసం బృందాలుగా ఏర్పడి గాలిస్తుండగా బుధవారం నిందితున్ని పట్టుకొని




విచారించడంతో నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. దీంతో కోర్టులో నిందితున్ని హాజరు పరిచి జైలుకు తరలించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సిఐ వేణుచందర్ మాట్లాడుతూ..ఎవరైనా ఇలాంటి చర్యలకు ప్లాపడితే ఉపేక్షించేది లేదని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని, లేనిచో కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## టోకెన్ సమ్మెలో ఉద్యోగులు పాల్గొనకుండా చూడాలి: జీఎం



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

ఈ నెల 16వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త టోకెన్ సమ్మెలో ఏ ఒక్క ఉద్యోగి పాల్గొనకుండా చూడాలని జాతీయ సంఘాల ప్రతినిధులను ఏరియా జీఎం జాన్.ఆనంద్ కోరారు. ఈ సందర్భంగా జీఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధి విధానాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న టోకెన్ సమ్మెకు సింగరేణి సంస్థకు ఎటువంటి సంబందం లేదని అన్నారు. జాతీయ స్థాయికి సంబందించిన విషయాలపై సింగరేణి సంస్థ ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో సమ్మెలో పాల్గొంటే బొగ్గు ఉత్పత్తి, రవాణాపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. జాతీయ సంఘాల నాయకులు, కార్మికులు ఈ సమ్మెకు దూరంగా ఉండాలని నిర్ధేశిత బొగ్గు,ఉత్పత్తి రవాణాకు అధిగమించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## భారత్ బంద్‌కు విద్యార్థి సంఘాల మద్దతు



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఈ నెల 16వ తారీఖున కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నిర్వహిస్తున్న భారత్ బంద్‌కు విద్యార్థిత సంఘాలు పూర్తి మద్దతును ప్రకటిస్తున్నట్లు ఏఐఎస్ఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీశ్; పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాంబ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అభిమన్యు, పీడీఎస్‌యూ డివిజన్ నాయకులు నరేందర్ తెలిపారు. రైతుల, కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ సంస్థలని ప్రయివేటు పరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు సిద్దం కావాలని అన్నారు. విద్యావ్యవస్థలో కాషాయికరణ, ప్రయివేటీకరణ, కార్పోరేటీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 16న జరిగే భారత్ బంద్‌ను అన్ని వర్గాల ప్రజలు విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తరుణ్, సాయి, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై కేవోసీ మేనేజర్‌కు వినతి

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కేవోసీలో నెలకొన్న



పలుసమస్యలపై ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్ మేనేజర్ సౌరభ్ సుమన్‌కు వివరించారు. బుధవారం స్థానిక మేనేజర్ కార్యాలయంలో మేనేజర్‌ను కలసి పలుసమస్యలపై వినతి పత్రాన్ని ఇవ్వడంతో పాటుగా సమస్యలను వివరించారు. మేనేజర్ సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ ససమావేశంలో సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, ఫిట్ సహాయ కార్యదర్శి షేక్ సర్వర్, జనరల్ షిఫ్ట ఇంచార్జ్జీ సామల శ్రీనివాస్, వెంగళ రవి, ఎస్.బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిల్లీ రైతులపై లాఠీచార్జి అమానవీయం



దమ్మపేట రూరల్, ప్రభాతవార్త : డిల్లీ రైతులపై కేంద్రప్రభుత్వం అనుసరించిన తీరు, ప్రధాని పాలనవ్యవహార శైలిపై నిరసిస్తూ డిల్లీరైతాంగం పై చేసిన లాఠీచార్జికి నిరసనగా నరేంద్రమోడీ, కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మలను బుధవారం దగ్ధం చేశారు. ఏఐకెయంఎస్ ఆధ్వర్యంలో చేసిన నిరసనలో సిపిఐ ఎంఎల్‌మాస్‌లైన్ ప్రజా పంథ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు అమర్లపూడి రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిల్లీలో రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కావాలని, వారి న్యాయమైన హక్కులసాధనకోసం శాంతియుతంగా పోరాటం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం భాష్పవాయువును ప్రయోగించి రైతులపై అమానుసంగా లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇందుకు నిరసనగా మండలపరిదిలోని గండుగులపల్లిలో నరేంద్రమోడి దిష్టిబొమ్మ దగ్గం చేశామన్నారు. అంతేగాక ఈ నెల 16వతేదీన గ్రామీణ భారత్ బంధ్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రైతు కార్మికసంఘాలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక కార్యకలాపాలను ప్రతిఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. దీనికి మద్దతుగా కిసాన్‌మోర్చా, రైతుకార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రధం చేయాలన్నారు. కేంద్రంలో మతోన్మాధ పాలన వచ్చాక రైతుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించకపోగా అమానుసంగా దాడులు చేస్తున్నారని ఆరోపించారు. కార్పోరేట ర్లకు అనుకూలంగా తీసుకువచ్చిన కార్మిక, రైతాంగ వ్యతిరేక చట్టాలను ఉపసంహరించు కోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటికరణ చేసే ఆలోచనను మానుకోవాలని, అధిక ధరలను నియంత్రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత్ బంధ్ లో ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బొంత కుమార్, ఆదినారాయణ, కీసరి వెంకటేష్, తాటి బాలాజి, కొమరం రాధా, మిడియం భద్రం, శివరామరాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎంపిడివో గా బాధ్యతలు స్వీకరించిన రవీంద్రరెడ్డి

దమ్మపేట రూరల్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :



మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడివో ) గా బి.రవీంద్రరెడ్డి బుధవారం భాద్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎంపిడివోగా ఇక్కడ విధులు నిర్వహించిన నాగేశ్వరరావు బదిలీ పై సత్తుపల్లి వెళ్ళారు. కాగా రవీంద్రరెడ్డి ఇప్పటి వరకు ఖమ్మం రూరల్ మండలంలో ఎంపిడివోగా విధులు నిర్వహించి ఎన్నికల బదిలీపై దమ్మపేటకు వచ్చారు. ప్రతి ఒక్కరూ తమతో సహకరించి అభివృద్ధికి తోడ్పాటునందించాలని ఆయన కోరారు.

## కానిస్టేబుల్ గా రైతుబిడ్డ



దమ్మపేట రూరల్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

మండలంలోని మారుమూల పల్లె గ్రామంలో ఓ నిరుపేద రైతుబిడ్డ కానిస్టేబుల్ గా ఎంపిక కాబడ్డారు. వివరాలు పరిశీలిస్తే అంకంపాలెం గ్రామానికి చెందిన కూరం ధారయ్యమూడవ కుమారుడు కూరం ప్రశాంత్ టియస్‌యస్పీ కానిస్టేబుల్ గా అర్హత సాధించాడని గ్రామస్థులు తెలిపారు. పూర్తి గా వ్యవసాయ కూలీరైతుగా ఉన్న ప్రశాంత్ ఎటువంటి కార్పోరేట్ స్థాయి శిక్షణ పొందకుండానే ,ఐటిడిఏ వారి చేత ఏర్పాటు చేయబడిన ఉచిత శిక్షణ ద్వారా ఎంపిక కావడం పట్ల అలువురు హర్షం వ్యక్తం చేశారు. చిన్న నాటినుండి పోలీస్ కావాలనే ఆశలతో పట్టుదలతో శ్రమించి ఉద్యోగం సాధించినందుకు ఐటిడిఏ శాఖ వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం అంకంపాలెంలో సంబురాలు జరిపి ప్రశాంత్ ను శాలువాతో సత్కరించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఒక నిరుపేద రైతుకుంటుంబానికి చెందిన ప్రశాంత్ ప్రభుత్వ ఉద్యోగం సాధించడంపట్ల తల్లిదండ్రులు గ్రామస్థులు, మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. వారిలో కాకా రమేష్,కోంద్రు రవి,మోకాళ్ళ విజేత,కోంద్రు శ్రావణ్,నాగేష్,నరసింహారావు,బాలు, వెంకటేష్,పోతురాజు, దిలీప్,సాయి, చరణ్,రాజేంద్ర, ధర్మరాజు,రాము,. జయంత్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా జుజ్జూరి చెన్నారావు

దమ్మపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ దమ్మపేట మండల అధ్యక్షునిగా జుజ్జూరి చెన్నారావును నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు కెవి రంగారావు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుని చేతుల మీదుగా నియామక పత్రాన్ని చెన్నారావు అందుకోవడం జరిగింది. చెన్నారావుకు మండల అధ్యక్షు పదవి బాధ్యతలు రావడం పట్ల రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొలికపోగు ముసలయ్య, జుజ్జూరి శ్రీను, ముత్యాలరావు, నందనాయక్, పసుమర్తి పుల్లారావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



దమ్మపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల కోసం ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై కేంద్ర మోడీ ప్రభుత్వం బాష్పవాయువు ప్రయోగించి లాఠీ చార్జీ చేయడాన్ని అఖిల భారత రైతు కూలి సంఘం(ఎఐకెఎంఎస్) తీవ్రంగా ఖండించింది. ఈ నేపథ్యంలో బుధవారం మండల పరిధిలోని గండుగులపల్లి ప్రధాన సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు అమర్లపూడి రాము మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై లాఠీ చార్జీ చేయడం బాధాకరమని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఈ క్రమంలో ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండి ఆదినారాయణ, బొంతు కుమార్, కేసరి వెంకటేష్, తాటి బాలాజీ, భద్రం, కొమరం రాధ, శివరామరాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## యువతకు క్రీడా పోటీలు- బహుమతులు అందజేత




అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

మండల పరిధిలోని పేరాయిగూడెం గ్రామ పంచాయతీలో బుధవారం పారిశుద్య వారోత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో పంచాయతీ పరిధిలో యువతకు క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలను పంచాయతీ ప్రత్యేక అధికారి, తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా నిర్వహించిన సమావేశంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రత్యేక వారోత్సవాలలో భాగంగా పంచాయతీ ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇదే క్రమంలో యువత గంజాయి, మద్యం, గుట్కా తదితర వాటికి దూరంగా ఉండాలని, చెడు వ్యవసనాలకు అలవాటు పడి ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా శ్రీను నియామకం

అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:




ఎన్నికల బదిలీల్లో భాగంగా అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐగా శ్రీను నియామకం కాబడ్డారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. స్థానికంగా పనిచేస్తున శ్రీకాంత్ బదిలీ కాగా మణుగూరు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ శ్రీనును అశ్వారావుపేటకు బదిలీ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక కార్యాలయంలో నూతన బాధ్యతలు చేపట్టారు.

## టాటా మ్యాజిక్ ద్విచక్ర వాహనం ఢీ ముగ్గురికి గాయాలు

పినపాక, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామం వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనం, టాటా మ్యాజిక్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. మేడారం వెళ్లుతున్న మ్యాజిక్ కరకగూడెం నుంచి మణుగూరు వెళ్లుతున్న ద్విచక్ర వానం ఢీకొన్నాయి. టాటా మ్యాజిక్ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఇంటిలోకి దూసుకుపోయింది. దీంతో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు యువకులకు, మ్యాజిక్‌లో ప్రయాణిస్తున్న బాబుకు గాయాలు అయ్యాయి. స్థానికులు గాయపడిన వారిని 108 ద్వారా పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం మణుగూరు 100 పడకల ఆస్పత్రికి తరలించారు.

## పేటలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి రాజ్యసభకు ఎంపిక కావడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేశారు. ఈమేరకు బుధవారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. రేణుకాచౌదరిని రాజ్యసభకు ఎంపిక చేసినందుకు గాను సోనియాగాంధీకి, రాహుల్‌గాంధీకి, ప్రియాంక గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మల్లిఖార్జునఖర్గేకు, దీపా దాస్‌లకు కాంగ్రెస్ నాయకులు ఆలపాటి రాము, సుంకవల్లి వీరభద్రం, జేష్ట సత్యనారాయణ చౌదరిలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాట్రం స్వామిదొర, నార్లపాటి శ్రీనివాసరావు, కాసాని చంద్రమోహన్, కోడూరు శ్రీనివాసరావు, కాకర్ల సోమేశ్వరరావు, మహేష్, రవి, వెంకన్నబాబు, సత్యనారాయణ, రాంబాబు, రాకేష్ పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు

కారేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :

ఈ నెల 16వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు డోలమైట్ మైన్ యూనియన్ నాయకులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ పరిశ్రమలు ప్రవేటీకరణకు నిరసనకు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16వ తేదీన తలపెట్టిన సమ్మెను విజయవంతంగా చేయవల్సిందిగా ఎఐటీయుసీ, సీటీవో, సీఐటీయు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసీ నాయకులు శ్రీరాములు, శశిధరన్, ఏఐటీయుసీ కొల్లి వీరయ్య, ధారావత్ వీరు, సీఐటీయు నాయకులు జి నర్సింహారావు, గుగ్గం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రేణుక చౌదరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

కారేపల్లి,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ రాజ్యసభకు ఎన్నికైన మాజీ కేంద్రమంత్రి రేణుకచౌదరిని కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ భద్రనాయక్, ఉసిరికాయలపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు గద్దం వెంకటేశ్వర్లు కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ప్రజాసేవలో అనునిత్యం నిమగ్నమైన నాయకులకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం అందజేస్తుందనడానికి మాజీ కేంద్రమంత్రికి రాజ్యసభ సభ్యురాలుగా ఎంపిక చేయడమేనని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు.

## పాడె మోసిన డిప్యూటీ సిఎం మల్లు



వైరా, ఫిబ్రవరి14,ప్రభాతవార్త:

వైరా మండల స్నానాల లక్ష్మీపురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఆయుష్ శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు అంత్యక్రియలు నిర్వహించారు. తమ సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు పార్థివదేహానికి డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క నందిని దంపతులు జిల్లా కలెక్టర్ గౌతమ్, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వగ్రామంలో డాక్టర్ మల్లు పార్థివదేహంతో అంతిమయాత్ర నిర్వహించారు. అంతిమయాత్రలో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క ప్రభుత్వ అధికార ప్రతినిధి మల్లు రవి పాడె మోశారు. అనంతరం గ్రామ సమీపంలోని మామిడి తోటలో మల్లు ఘాట్ నందు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎంపిలు రాజయ్య, పోరిక బలరాంనాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ గౌతమ్, పలువురు రాజకీయ ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ను కలిసిన వైరా మున్సిపాలిటీ కమీషనర్ సిహెచ్.వేణు

వైరా, ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ కొత్త కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్.వేణు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు రాము తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన ఎంపీడీవో జి సురేందర్

కారేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :



కారేపల్లి ఎంపీడీవో జి సురేందర్ బుధవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో విధులు నిర్వహించిన సురేందర్ కారేపల్లి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కారేపల్లి మండలాన్ని అభివృద్ధి పరమటలో తరతమ భేదం లేకుండా అన్ని గ్రామ పంచాయితీల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా 2సంవత్సరాలుగా కారేపల్లి మండలంలో ఎంపీడీవోగా పనిచేసిన ఎం చంద్రశేఖర్ దుమ్ముగూడెం బదిలీ అయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

కారేపల్లి,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :

సింగరేణి మండలం మాదారం గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు అజ్మీర్ నరేష్ సోదరుడు అజ్మీర మోతిలాల్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను బుధవారం మాదారం గ్రామంలో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి ఎస్సై పి రామారావులతో పాటు తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, మినిస్టర్ సీతక్క, ప్రధాన అనుచరుడు పిండికట్ల యాకయ్య, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, బానోత్ కోటి తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ నేతలు




కారేపల్లి,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :

సింగరేణి మండలం మాదారం గ్రామం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి అప్పయ్య సతీమణి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రతిఘటన ఉద్యమ నాయకులు తుమ్మలపల్లి హన్మంతరావు మాతృమూర్తి బుధవారం మృతి చెందగా న్యూడెమోక్రసీ నేతలు ఆమె భౌతికాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం ఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులుఆవునూరి మధు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, సారంగపాణి, సీపీఎం ఎల్ న్యూడెమోక్రసీ సింగరేణి మండల కార్యదర్శి వై ప్రకాష్, కోయల శ్రీనివాసరావు, వై జానకి, కావేట నాగయ్య, గడ్డం వెంకన్న, తిరుమలగిరి నరేష్, తావురియా అంజి, సతీష్, శివయ్య, నర్సింహారావు, ఎర్రయ్య, కుర్ర శ్రీను, తిరుమలగిరి ప్రసాద్, బర్మావత్ వీరు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలి...

కారేపల్లి,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఎస్టీ (లంబాడ) ఆ కమ్యూనిటీ ప్రభుత్వ ఉద్యోగులకు నేడు ఫిబ్రవరి 15న సేవాలాలన జయంతికి ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేసింది. ఈ సందర్భంగా లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఖమ్మం జిల్లా ఇన్‌చార్జీ బాలు నాయక్ మాట్లాడుతూ.... 1739వ సంవత్సరం ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా సేవాఘాడ్‌లో సేవాలాల్ జన్మించారని బంజారాల విశ్వాసం అని అన్నారు. తన బోధనలు, కీర్తలతో లంబాడీలు ఎంతో గౌరవించబడ్డారని పలువురు బంజారా మేధావులు తెలియపరుస్తూ ఉంటారని తెలిపారు. అదే విధంగా లంబాడీల అణిచివేతకు వ్యతిరేకంగా వారి హక్కుల కోసం 18వ శతాబ్దంలో జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన సేవాలాల్ మహారాజ్‌ను తమ ఆరాధ్య దైవంగా బంజారాలు కొలుస్తూ ఉంటారని తెలియపరుస్తూ... నేడు సేవాలాలన జయంతిని ప్రతి తండాలలో ఘనంగా నిర్వహజంచాలని పిలుపునిచ్చారు.





## 21మంది కార్యదర్శులకు రెగ్యులైజేషన్ ఆర్డర్లు



కారేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :

సింగరేణి మండలంలోని వివిధ గ్రామ పంచాయితీలలో గత 4సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న పంచాయితీ కార్యర్శులను రెగ్యులైజేషన్ చేస్తూ ప్రభుత్వం వద్ద నుండి ఆదేశ పత్రాలు స్వీకరించారు. ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో డీపీవో హరికిషన్ చేతుల మీదుగా పంచాయితీ కార్యదర్శుల సంఘం ఉపాధ్యక్షుడు తిలక్ కిషోర్ బుధవారం మాట్లాడుతూ... ఎన్నో నెలలుగా పంచాయితీ కార్యదర్శులు రెగ్యులైజేషన్ కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ప్రభుత్వం తమకు నియామక పత్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వర్తిస్తున్న కార్యదర్శుల సంక్షేమమే ప్రధాన ఏజెండాగా యూనియన్ పనిచేస్తుందని తెలిపారు. అనంతరం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు నిరంజన్, చంటి, సంతోష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## లింగమ్మకు ఘనంగా నివాళులు




కారేపల్లి,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :

కారేపల్లి మండలం కొత్త కమలాపురం గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు యశోద అస్పత్రుల సంస్థ అధినేత మల్లెల వెంకటేశ్వరరావు (ఎంటీఆర్‌వీ) మాతృమూర్తి మల్లెల లింగమ్మ దశదినకర్మలకు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ నేతలు ప్రముఖులు పాల్గొని బుధవారం ఘనంగా నివాళులర్పించారు. మండల పరిధిలోని కొత్త కమలాపురం గ్రామంలో వారి స్వగ్రామాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు పరిసర ప్రాంతాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా లింగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదుకు చెందిన ప్రముఖ డాక్టర్లతో పాటు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య, నల్లమోతు భాస్కర్‌రావు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, వివిధ పార్టీలకు చెందిన జిల్లా, మండల స్థాయి నాయకులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా లింగమ్మ కుమారులైన మల్లెల సైద సైదయ్య, మల్లెల శ్రీనివాస్‌రావు, మల్లెల వెంకటేశ్వరరావులను పలువురు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కోటి అప్పారావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, బానోతు రామ్మూర్తి నాయక్, సురేందర్, మనియార్, మేదర టోనీ, గుగులోతు భీముడు, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, వద్దే అనంతయ్య, గుత్త గంగయ్య, గమిడి నర్సింహారావు, గుగులోతు శ్రీను, ఆవుల వెంకటేశ్వర్లు, గుగులోతు మంగనాయక్, కోటి, వద్దే కోటేశ్వరరావు, సీట్ రామ్, రేపాల సతీష్, వద్దే సంపత్, వద్దే ఉదయ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్‌ను కలిసిన కమీషనర్

వైరా, ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



మున్సిపాల్ కమీషనర్ల బదిలీల్లో భాగంగా వైరాకు కొత్తగా వచ్చిన మున్సిపాల్ కమీషనర్ సిహెచ్.వేణు బుధవారం వైరా మున్సిపాల్ కార్యాలయంలో వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.




# హెల్మెంట్‌తోనే పునర్జన్మ

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ ముగింపు సభలో ఎంవిఐ వి.పుల్లయ్య






సత్తుపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

ప్రస్తుత మావన జీవన విధాన శైలిలో వాహనదారులు హెల్మెంట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు ప్రమాదానికి గురైనట్లయితే హెల్మెంట్ భాధితుడికి పునర్జన్మనిస్తుందని సత్తుపల్లి మోటార్ వెహికిల్స్ ఇన్‌స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు. బుధవారం సత్తుపల్లి రవాణా యూనిట్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన డ్రైవింగ్ లైసెన్స్‌లు, రెన్యువల్స్‌లు, వాహన రిజిస్ట్రేషన్ల కోసం కార్యాలయానికి వచ్చిన వారితో పాటు ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు అందరూ పాటిస్తే ప్రమాద రహిత దేశంగా అవుతుందన్నారు. ప్రతి వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు కుటుంబంలోని ఆర్థిక పరిస్థితులను, ఒడిదుడుకులను దరిచేరనీయవద్దని, ఏకాగ్రతతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మద్యం మత్తు, నిద్ర మత్తుతో పాటు అతి వేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడపడంవంటివి కూడా ప్రమాదాలకు కారణమేనని సూచించారు. దేశంలో జరిగే రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహన ప్రమాదాలే అత్యధికమన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా మనల్ని మనం కాపడుకోవడంతోపాటు ఇతరుల ప్రాణాలను కాపాడుతామన్నారు. పోలీస్ శాఖ, రవాణా శాఖవారు తనిఖీలు చేసేటప్పుడు హెల్మెంట్ లేకుండా ప్రయాణించే వాహనదారుల నుండి అపరాద రుసుము వసూలు చేస్తారు అనే ఆలోచనతో కాకుండా మన మీద ఆధారపడ్డ కుటుంబాలను గుర్తు తెచ్చుకొని హెల్మెంట్ ధరించడం శ్రేయస్కరం అన్నారు. నాసిరకం హెల్మెంట్‌లు కాకుండా నాణ్యమైన హెల్మెంట్లను ఉపయోగించినప్పుడే ప్రమాదాల నుండి రక్షించబడుతామన్నారన్నారు. హెల్మెంట్, సీటు బెల్టు లేకుండా ప్రయాణించడం వల్ల ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు, వాటిని ధరించి వాహనాలు నడిపేటప్పుడు ప్రాణాలు కాపాడుకున్న సంఘటనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి కరాటే సంఘం జిల్ల కార్యదర్శి పి . పిచ్చయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్యంగా ఫిట్‌నెస్‌గా ఉండి వాహనాలు నడపడం వల్ల కూడా రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చున్నారు. అలాగే రోడ్డు రవాణాశాఖ ఏడి సి. వెంకటయ్య మాట్లాడుతూ ఎంవిఐ వెంకట పుల్లయ్య ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన తరగతులు నిర్వహిస్తుంటారని చాలా మంది ప్రేరణ పొంది వెంటనే స్పందించి రోడ్డు ప్రమాదాలలో వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యుల అనుభవనాలను తెలియజేశారని ఇక నుండి తప్పక ఆచరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కానిస్టేబుల్ రమేష్, ప్రసాద్, కృష్ణారావు, తదితర సిబ్బంది, లారీ యజమానులు, ఆటో డ్రైవర్లు దరఖాస్తు దారులు పాల్గొన్నారు.

# కల్లూరు ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన రఘు





సత్తుపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

కల్లూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా అణిశెట్టి రఘును నియమిస్తూ డిజిపి కార్యాలయం ఆదేశాలు జారీ చేసింది. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సాధారణ బధిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న ఏసిపి బొజ్జా రామానుజంను డిజిపి కార్యాలయానికి బధిలీ చేశారు. ఏసిపిగా కల్లూరు డివిజన్‌లో ఏడాది కాలం పాటు పనిచేసిన బొజ్జా రామానుజం డివిజన్‌లో శాంతి భద్రతలు పరిక్షించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేసి నేరాలను నియంత్రిండంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పై స్థాయి అధికారులతో పాటు కింది స్థాయ అధికారులు మరియు అన్ని వర్గాల ప్రజల యొక్క అభిమానాన్ని ఏసిపి రామానుజం చూరగొన్నారు. ఈయన స్థానంలో బధిలీపై వచ్చిన ఏసిపి రఘు 2006-2007 సంవత్సరంలో సత్తుపల్లి ఎస్ఐగా పని చేసి బధిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లారు. అనంతరం ఆయన ఇంటిలిజెన్సీ మరియు సిసిఎస్‌లో నిర్మల్, వరంగల్, బైన్సా, బోధన్, కోదాడ, తొర్రూరు ప్రాంతాల్లో డిఎస్‌పిగా విధులు నిర్వహించారు. మరలా అణిశెట్టి రఘు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఏసిపిగా వచ్చారు. బుధవారం ఆయన సత్తుపల్లి కార్యాలయంలో ఏసిపిగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈ ప్రాంతంలో విధులు నిర్వహింంన రఘుకు ప్రజలతో తత్సంబంధాలు ఉన్నాయి. ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన రఘును బధిలీపై వెళ్తున్న ఏసిపి రామానుజం మరియు కార్యాలయం సిబ్బంది, నర్సింహారావు, మధు, రాంబాబు, ప్రకాష్,గౌరి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

# సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ బదిలీ




సత్తుపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న కోడూరి సుజాతను, కామారెడ్డి మున్సిపాలిటీకి బధిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ఆదేశాల మేరకు బధిలీ చేయడం జరిగింది. ఈమె స్థానంలో హైదరాబాదులోని మెప్మా విభాగంలో పిడిగా చేస్తున్న రవిబాబును సత్తుపల్లి కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. సత్తుపల్లి కమిషనర్‌గా నాలుగేళ్ల పాటు విధులు నిర్వహించారు. ఈమె హయాంలో సత్తుపల్లి పురపాలక కార్యాలయాన్ని మరియు కార్యాలయంలో 100 అడుగుల ఎత్తుతో జాతీయ జెండా, మరియు అశోక చక్రంతో పాటు పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, వార్డులలో సీసి రోడ్లు, పట్టణ ప్రకృతి వనం తదితర అభివృద్ధి కార్యక్రమాలను నాటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మరియు మున్సిపల్ చైర్మన్ సహాయ సహకారాలతో మున్సిపాలిటీలో దాదాపు 100 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేసి పట్టణంలోని అన్ని వర్గాల ప్రజల మన్ననలను కమిషనర్ కె. సుజాత పొందారు.

కమిషనర్‌కు వీడ్కోలు పలికిన సిబ్బంది :

సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించి కామారెడ్డికి కమిషనర్‌గా వెళ్తున్న సుజాతను మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం మున్సిపల్ సిబ్బంది, వీడ్కోలు కార్యాక్రమం ఏర్పాటు చేశారు. వీడ్కోలు సభలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మేనేజర్ శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బందితో పాటు పట్టణ ప్రముఖులు ఆమెను సన్మానించారు.

## బంద్‌ను విజయవంతం చేయాలని దుకాణాల్లో ప్రచారం



పెనుబల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ఈ నెల 16వ తేదీన జరగనున్న దేశ వ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండల పరిధిలోని విఎం. బంజర్ సెంటర్ నందు అఖిలపక్ష పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు వ్యాపార దుకాణాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి బీరెల్లి లాజర్, పౌరహక్కుల సంఘం నాయకులు కాటినేని శ్రీనివాసరావు, ఇతర కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన క్రైస్తవ ఉపవాస దీక్షలు



కల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

కల్లూరు లిటిల్‌ఫ్లవర్ చర్చితో పాటు కల్లూరు మండలంలో ఉన్న పలు చర్చిలలో బుధవారం ఉదయం నుండి క్రైస్తవ ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయి. కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చి ఫాదర్ సురేష్ జోష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉపవాస ప్రార్ధనలు నిర్వహించారు. పలు గ్రామాల నుండి వందలాదిగా క్రైస్తవులు తరలివచ్చి ప్రార్ధనలు నిర్వహించారు. ఈ ఉపవాస ప్రార్ధనలు 40 రోజుల పాటు అనగా గుడ్ ఫ్రైడే వరకు నిర్వహించడం జరుగుతుందని ఫాదర్ సురేష్ జోష్ తెలిపారు.

## కటికి వారి పెళ్ళి, పుట్టిన రోజు వేడుకలు



కల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

కటికి నరసింహారావు, మౌళిక దంపతుల పెళ్ళి రోజు వేడుకలతో పాటు వీరి కుమారుడు వేదాన్స్ శివ సాయికుమార్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం హైద్రాబాద్‌లోని వారి స్వగృహంలో ఘనంగా జరుపుకున్నారు. కల్లూరుకు చెందిన వీరి కుటుంబ సభ్యులు హాజరై శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె. జోష్మికాదేవి, కాకిత రామారావు, సత్యవతి, వరలక్ష్మి, బందెల సత్య మాణిక్యాలరావు, రామ తులశి పాల్గొన్నారు.

# తెలంగాణలో మెజార్టీ పార్లమెంట్ స్థానాలు బిజేపి గెల్చుకుంటుంది

## నరేంద్రమోడి మూడవసారి ప్రధానమంత్రి కావడం ఖాయం



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*

త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజేపి పార్టీ మెజార్టీ స్థానాలను గెలుచుకుంటుందని ఖమ్మం పార్లమెంట్ బిజేపి ఇన్‌చార్జ్, బిజేపి పార్టీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకరరెడ్డి వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి మూడవ పర్యాయం కూడా ప్రధానమంత్రి కావడం ఖాయమని ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ కార్యాలయం నందు మండల, గ్రామ స్థాయిలో బిజేపి పార్టీ కార్యక్రమాల పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో పొంగులేటి సుధాకరరెడ్డి మాట్లాడుతూ దేశం మొత్తం ప్రధానమంత్రి నరేంద్రమోడి గాలి వీస్తోందని, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రధానమంత్రి నరేంద్రమోడి హవా కొనసాగుతోందని ఆయన చెప్పారు. కరోనా లాంటి మహమ్మారికి స్వదేశీ వ్యాక్సిన్‌ను ఇప్పించిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడిదేనని ఆయన చెప్పారు. ప్రపంచం ముక్కున వేలు వేసుకునేటట్లు బ్యాలెన్స్ ఎకానమీ మెయింటెన్ చేస్తున్నారని ఆయన చెప్పారు. సుపరిపాలనతో నరేంద్రమోడి దేశాన్ని ఆత్మనిర్బర్ భారత్ వైపు తీసుకు వెళ్తున్నారని ఆయన చెప్పారు. కర్నాటకలో కాంగ్రేస్ ఇచ్చిన గ్యారెంటీలో మూడు గ్యారెంటీలు ఫెయిల్ అయ్యాయని ఆయన చెప్పారు. బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీలు ఒక్కటేనని, కమ్యునిస్టులు సోదిలో లేకుండా పోయారని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అసెంబ్లీలో డ్రామాలు ఆడుతున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని ఆయన ధ్వజమెత్తారు. దక్షిణాదిలో కూడా పార్లమెంట్ ఎన్నికలలో బిజేపి మంచి సీట్లు సాధిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజేపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు దొడ్డా అరుణ, జిల్లా నాయకులు మందా సరస్వతి, నాగలక్ష్మీ, బిజేపి మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్ పాల్గొన్నారు.

# డీసీసీబీ చైర్మన్ యల్లగొండకేనా...?



*ముదిగొండ,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :*

సహాకార బ్యాంక్ (డీసీసీబీ) జిల్లా చైర్మన్ పదవిని బీసీ, రజక సామాజిక వర్గానికి చెందిన తుఫాకుల ఎల్లగొండ స్వామి (ఏడుకొండలు)కే ఇవ్వాలని మండల ప్రజలు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడుకే డీసీసీబీ చైర్మన్‌కి పూర్తి అర్హత కలిగిన వ్యక్తి తుఫాకుల యలగొండ స్వామిని మండల ప్రజలు కోరుతున్నారు. ఎవ్వరికి డీసీసీబీ చైర్మన్ దక్కుతుందనే చర్చ జోరుగా సాగుతున్నది. ప్రస్తుతం యలగొండ స్వామి పేరు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఉన్నత విద్యావంతుడు, పేద విద్యార్థులకు పేద ప్రజలకు నేనున్నానంటూ ఆర్థిక భరోసా ఇచ్చే చురుకైన వ్యక్తి, ప్రజా సేవకుడు అయిన స్వామికి డీసీసీబీ చైర్మన్‌గా ఎన్నికైతే సామాన్య ప్రజలకు మేలు జరుగుతుందనే అభిప్రాయం జిల్లాలో ఎక్కువగా వ్యక్తం అవుతున్నది. యలగొండ స్వామి లాంటి నాయకుడికి అవకాశం ఇవ్వాలని అధికార కాంగ్రేస్ పార్టీలో చాలా మంది సామాన్య కార్యకర్తలు, నాయకులు అభిప్రాయపడుతున్నారు. తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన అనుచరుడుగా గుర్తింపు పొంది ఎన్నో సామాజిక సేవలు చేయడమే కాక ముదిగొండ మండలంలో భట్టి విక్రమార్క గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు. క్రమశిక్షణ గల నాయకుడిగా గుర్తింపు పొందినటువంటి వ్యక్తి డీసీసీబీ చైర్మన్ పదవి యలగొండ స్వామి లాంటి నాయకుడికి అవకాశం ఇవ్వాలని అధికార కాంగ్రేస్ పార్టీలో చాలా మంది సామాన్య కార్యకర్తలు, నాయకులు అభిప్రయా పడుతున్నారు.

## వేసవి ఆరంభంలోనే మండుతున్న ఎండలు మొదలైన ఉక్కపోత



*కామేపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వేసవి ఆరంభంలోనే ఎండలు మండుతున్నాయి. ఫిబ్రవరిలో నమోదు అవుతున్న పగటి ఉష్ణోగ్రతలతో ఉమ్మడి జిల్లా వాసులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మార్చి నెల రాకముందే ఎండలు మండిపోతుండడంతో మార్చిలో పరిస్థితులు ఏలా ఉంటాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో మధ్యాహ్నం వేడిగాలుల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. దీంతో ప్రజలు ఉక్కపోతకు గురౌతున్నారు.

## ముస్తాబాద్ తహశీల్దార్‌గా ఆర్.సురేష్

*ముస్తాబాద్, ప్రభాతవార్త.*

ముస్తాబాద్ నూతన తహశీల్దార్‌గా ఆర్.సురేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో డిఎవోగా విధులు నిర్వహించిన ఆయన ఇక్కడ పని చేసిన తహశీల్దార్ గణేష్ వేములవాడ ఆర్డీఓ ఆఫీస్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఆర్.సురేష్ వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఆర్.సురేష్‌కు, బదిలీపై వెళ్తున్న తహశీల్దార్ గణేష్‌లను సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## ఢిల్లీ రైతాంగ పోరాటంపై మోడీ నిరంకుశ అణచివేతను ఖండించండి



*వైరా, ఫిబ్రవరి14,ప్రభాతవార్త:*

హర్యానా, ఢిల్లీ రైతులు దేశ రైతుల కోసం, రైతాంగానికి మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తూ, దేశ రాజధానిలో ధర్నా చేయడానికి వస్తున్న రైతాంగంపై మోడీ ప్రభుత్వం భారీకేడ్లు, రబ్బరు తూటాలు, లాఠీ చార్జీలతో రైతాంగాన్ని హింసకు గురిచేయడం దేశ ప్రజలు నిరసించాలని సిపిఐ ఎంఎల్, ప్రజాపంథా నిరసించాలని పోటు రంగారావు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కూడా లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆరుకాలం కష్టపడ్డ పంటలకు గిట్టుబాటు ధర అడగడం ఎలా నేరం అవుతుందని ఆయన ప్రశ్నించారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది కాదా అన్నారు. రైతాంగాన్ని, కార్మికులను ఆదుకోవాల్సింది కేంద్రమే విస్మరించడం అన్యాయమని విమర్శించారు. ఆదాని, అంబానీ మీద ఉన్న ప్రేమదేశానికి అన్నం పెడుతున్న రైతుల మీద ఎందుకు లేదని ఆయన ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో మోడీని గద్దె దించాల్సిన అవసరం దేశ ప్రజలకు ఉందని ఆయన గుర్తు చేశారు. దేశంలో ప్రజలు, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల16న అఖిలపక్షాల ఆధ్వర్యంలో జరగనున్న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఈ బంద్‌లో విస్తృతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొని మోడీ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపించాలని ఆయన కోరారు.




## భక్తరామదాసు ఉత్సవాలు భావితరాలకు గుర్తుండాలి -బిజెపి జాతీయ నేత పొంగులేటి సుధాకరరెడ్డి



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*

భక్తరామదాసు చరిత్ర మరిచి పోలేనిదని, భావితరాలు కూడా గుర్తుంచుకునే స్థాయిలో భక్తరామదాసు జయంతి ఉత్సవాలను నిర్వహించాలని బిజేపి జాతీయ నాయకుడు, బిజేపి ఖమ్మం పార్లమెంట్ ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకరరెడ్డి వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని భక్తరామదాస ధ్యాన మందిరంను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. బిజేపి జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకరరెడ్డికి అర్చకులు సౌమిత్రరమేష్ తీర్థ,ప్రసాదాలను అందచేసారు. భక్తరామదాస ధ్యాన మందిరం విశిష్టతను వివరించి చెప్పారు. పొంగులేటి సుధాకరరెడ్డికి స్వామి వారి శాలువాను అందచేసారు. భక్తరామదాస ధ్యాన మందరం ఆవరణలోని భక్తరామదాసు కాంస్య విగ్రహంను ఆయన సందర్శి పూజలు చేసారు. అనంతరం బిజేపి జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకరరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడి భక్తరామదాస ధ్యాన మందరింలో భక్తరామదాసు జయంతి ఉత్సవాలు నిర్వహిస్తుండటం అభినందనీయమని ఆయన అన్నారు. భక్తరామదాసు ఉత్సవాలు జరగాల్సిన స్థాయిలో జరగడం లేదని ఆయన అన్నారు. ఆనవాయితీ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలక్టర్ ఉత్సవాలకు హాజరుకావాలని ఆయన చెప్పారు. ప్రతిదీ ఓటు బ్యాంకు రాజకీయాలతో చూడటం కొంతమందికి అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. రామరాజ్యంను ఆదర్శంగా చేసుకుని ప్రధానమంత్రి నరేంద్రమోడి పరిపాలన సాగిస్తున్నారని ఆయన చెప్పారు. భక్తరామదాసు నేలకొండపల్లిలో జన్మించి భద్రాచలంలో రాముల వారికి గుడి కట్టడం తెలుగువారందరికి గర్వకారణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాస విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, అర్చకులు పంతంగి పవన్‌కుమార్, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజేపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు దొడ్డా అరుణ, జిల్లా నాయకులు మందా సరస్వతి, నాగలక్ష్మీ, బిజేపి మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్ పాల్గొన్నారు.

## ఎస్సైగా తోట నాగరాజు బాధ్యతలు స్వీకారం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి ఎస్సైగా తోట నాగరాజు బుధవారం ఇక్కడి పోలీసు స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తున్న బి.సతీష్‌ను ఖమ్మం త్రీ టౌన్‌కు బదిలీ చేసారు. ఖమ్మం టూటౌన్ ఎస్సైగా పని చేస్తున్న తోట నాగరాజును పోలీసు ఉన్నతాధికారులు ఇక్కడికి బదిలీ చేసారు.

## అర్హులైన పట్టభద్రులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి

*కామేపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*



అర్హులైన పట్టభద్రులు ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలని కామేపల్లి తహశీల్దార్ సీహెచ్ సుధాకర్ బుధవారం కోరారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 6వ,తేదీ వరకే చివరి గడువు ఉండగా అట్టి గడువును చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ మార్చి 14వ,తేదీ వరకు పొడిగించిన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటు హక్కు కోసం వచ్చే నెల 14లోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

# మొబైల్ హాస్పిటల్ వైద్య పరికరాలు సరఫరా చేసేందుకు దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**



**భద్రాచలం, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో మొబైల్ హాస్పిటల్ వైద్య పరికరాలు సరఫరా చేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన సంస్థల నుంచి ధరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ధరఖాస్తులలో జీఎస్టీ నంబర్, బ్యాంకు ఖాతా కలిగిన అన్ని జిల్లాలకు చెందిన వారు తప్పకుండా పాల్గొనవచ్చని అన్నారు. ఆసక్తిగల వారు భద్రాచలం ఐటీడీఏలోని కార్యనిర్వాహక ఇంజనీరింగ్ కార్యాలయంలో ఈ నెల 14 నుంచి 16వ తేదీ లోపు ధరఖాస్తులు అందజేయాలని చెప్పారు. పూర్తిచేసిన షెడ్యూల్ సమర్పించడానికి ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు అందజేయాలని, ధరఖాస్తులు సమర్పించిన బ్యాక్సును ఈ నెల 21వ తేదీ సాయంత్రం ధరఖాస్తు దారుల సమక్షంలో తెరిచి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు.



# మున్సిపల్ కమిషనర్లు బదిలీలు

**- కొత్తగూడెంకు శేషాంజనేయస్వామి, పాల్వంచకు యూసుఫ్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త:**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ.స్వామిని వరంగల్ కార్పోరేషన్‌కు బదిలీ చేశారు. కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న జి.రఘును రంగారెడ్డి జిల్లా బదంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. అదే విధంగా జీహెచ్ఎంసీలో డీసీగా ఉన్న ఎండీ యూసుఫ్‌ను పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. హన్మకొండ జిల్లా పర్కాల మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న టి.శేషాంజనేయస్వామిని కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు.

# అన్ని వివరాలను ప్రభుత్వానికి త్వరితగతిన ప్రతిపాదనలు సమర్పించాలి



**- ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త:**

జీసీసీ ద్వారా నిర్వహించబడుతున్న ఐదు జీసీసీ బ్రాంచీల్లోని, సొసైటీల్లోని వస్తువుల టర్నోవర్‌కు సంబంధించిన ఇన్‌కంట్యాక్స్, జీఎస్టీకి సంబంధించిన వివరాలతో పాటు ముష్టి గింజలు, ఏజెన్సీ ఏరియాల్లోని ఎక్కడ పండుతున్నాయో సర్వే నిర్వహించి ప్రభుత్వానికి త్వరితగతిన, ప్రతిపాదనలు సమర్పించాలని ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ సంబంధిత డీఎం జీసీసీ, మేనేజర్లకు ఆదేశించారు. బుధవారం నాడు తన ఛాంబర్లలో జీసీసీ సొసైటీ మేనేజర్లతో జీసీసీ బ్రాంచ్‌లలోని సొసైటీల ద్వారా సేకరిస్తున్న అటవీ ఫలాలు, ముష్టి గింజల సేకరణ, సర్వే, ఆశ్రమ పాఠశాలలకు, వసతి గృహాలకు, జీసీసీ ద్వారా సరఫరా చేసే ఫుడ్ ప్రాసెసింగ్ అంశాలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జీసీసీ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలకు, అలాగే గురుకులం కళాశాలలు, పాఠశాలలు, పీఎంహెచ్ హాస్టల్, సరఫరా అవుతున్న సామాన్లు నాసిరకంగా కాకుండా చాలా మన్నికైనవి మాత్రమే సకాలంలో సరఫరా చేయాలని వాటికి సంబంధించిన వివరాలు ప్రతీది రిజిస్టర్‌లో పొందుపర్చాలన్నారు. మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజనుల నుంచి సేకరిస్తున్న అటవీ ఫలాలు మధ్య దళారులు దోచుకోకుండా నేరుగా జీసీసీకే విక్రయించేలా సంబంధిత మేనేజర్లు, జీసీసీ సిబ్బంది గిరిజనులకు అవగామన కల్పించిందని, అలాగే అటవీ ఫలాలు జీసీసీకి గిరిజనులు తరలించిన వెంటనే వారికి సంబంధించిన పైకము సకాలంలో అందజేయాలని, సరిపడా నిధులు లేకపోతే వెంటనే ప్రభుత్వానికి నివేదించి నిధులు తెప్పించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డీఎం జీసీసీ విజయ్‌కుమార్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఏడీ అగ్రికల్చర్ భాస్కరన్, జీసీసీ మేనేజర్లు భద్రాచలం దావీదు, పాల్వంచ లక్ష్మీజి, ఇల్లెందు లక్ష్మణ్, దమ్మపేట నరసింహారావు, ఖమ్మం జీసీసీ చార్టెడ్ అకౌంటెంట్ సుబ్బారావు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక వర్గం సమ్మెకు దూరంగా ఉండాలి

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 ః**



ఈ నెల 16 తేదీన జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు దూరంగా ఉండాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరం ఉత్పత్తి లక్ష్యాలు సాధించే దిశగా సింగరేణి సంస్థ వెళ్తుందని ఈ క్రమంలో సమ్మె వలన ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఒక్క రోజు సమ్మెకు దూరంగా ఉండి లక్ష్య సాధన కోసం సహకరించాలన్నారు. సమ్మె డిమాండ్లు సింగరేణి సంస్థ పరిధిలోకి రావని, సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలైతే చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. అవి కేంద్ర ప్రభుత్వ పరిధిలో పరిష్కరించే సమస్యలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు వాస్తవాలు గ్రహించి సమ్మెకు దూరంగా ఉండాలని కోరారు. వార్షిక లక్ష్య సాధనకు 47 రోజుల సమయం మాత్రమే ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపు కొంత వెనుకబడి ఉన్నామని ఉత్పత్తి లక్ష్యాల సాధన కుంటుపడకుండా బీటీపీఎస్, హెవీ వాటర్ ప్లాంట్, ఇతర పరిశ్రమలకు సరఫరా చేస్తున్న బొగ్గు రవాణలో ఆటంకం కలగకుండా ఉండాలన్నా, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేందుకు సమ్మెకు దూరంగా ఉండాలన్నారు. ఒక్క రోజు సమ్మె వల్ల కంపెనీ ఉత్పత్తికి నష్టం సుమారు రూ.85 కోట్లు ఉంటుందని కార్మికులు కోల్పోయే వేతనాలు సుమారు రూ.18 కోట్లు ఉంటాయని తెలిపారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా : తిరుమలాయపాలెం, కూసుమంచి, వైరా టౌన్, మధిర టౌన్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : మణుగూరు టౌన్, మణుగూరు రూరల్, సుజాతనగర్, టేకులపల్లి
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
వార్త చీఫ్ బ్యూరో
సెల్ : 8008003364

# రోడ్డుభద్రత నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త:**



రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జనవరి 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలీస్ అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది. ఈ నెల రోజుల పాటు ఏర్పాటు చేసిన వాహన తనిఖీల్లో రోడ్డు భద్రత నియమాలను పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేయడం, జరినామాలు విధించడం వాహనాలను సీజ్ చేయడం లాంటి చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 1355 కేసులు నమోదు చేయడం జరిగిందని, రోడ్డు భద్రత నియమాలను ఉల్లంగించిన వ్యక్తులపై సంబంధించిన 2922 వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు. మొత్తం 40,915 ఈచలాన్ కేసులలో రూ.80,78,385 జరిమానా విధించడం జరిగిందని అన్నారు. సీజ్ చేసిన వాహనాల్లో కొన్నింటిని జరిమానా విధించి తిరిగి యజమానులకు అప్పగించడం జరిగిందన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ నెల రోజుల పాటు మొత్తం 80 అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం ద్వారానే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, జిల్లా వ్యాప్తంగా నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. త్రిపుల్ రైండింగ్, రాంగ్‌రూట్, నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుపడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.